


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 344, పేజీలు - 08

గురువారం, మే 8, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## పహల్గామ్ దాడికి ప్రతీకారంగా

# 'ఆపరేషన్ సిందూర్'



- పాక్ భూభాగంలో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం - పక్కా నిఘా సమాచారంతో సైన్యం మెరుపుదాడులు
- అజ్మల్ కసబ్‌తో పాటు డేవిడ్ హెడ్లీకి శిక్షణ ఇచ్చిన స్థావరాలు కూడా లక్ష్యంగా దాడులు
- కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ బలగాలు "ఆపరేషన్ సిందూర్" పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో తొమ్మిది ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ వెల్లడించారు. ఈ చర్య ఉగ్రవాదులకు, వారిని ప్రోత్సహిస్తున్నవారికి గట్టి హెచ్చరిక అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విక్రమ్ మిశ్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో భారత పర్యాటకులపై లష్కరే తోయిబాకు చెందిన పాకిస్థానీ ఉగ్రవాదులు జరిపిన క్రూరమైన దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాల్ జాతీయుడు సహా మొత్తం 26 మంది మరణించారని మిశ్రీ గుర్తుచేశారు. ముంబై 26/11 దాడుల తర్వాత పౌరులు ఇంత పెద్ద సంఖ్యలో మరణించిన ఉగ్రదాడి ఇదేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులను అతి సమీపం నుంచి వారి కుటుంబ సభ్యుల ముందే తలలపై కాల్చి అత్యంత పాశవికంగా హత్య చేశారని, ఈ దాడి జమ్మూకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులను దెబ్బతీయడమే లక్ష్యంగా జరిగిందని తెలిపారు. గత ఏడాది 2.25 కోట్ల మంది పర్యాటకులు కశ్మీర్‌ను సందర్శించారని, పర్యాటకాన్ని దెబ్బతీసి, ఆ ప్రాంత అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్ర ఇందులో ఉందని అన్నారు. ఈ దాడికి "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" (టీఆర్ఎఫ్) అనే సంస్థ బాధ్యత తీసుకుందని, ఇది ఐక్యరాజ్యసమితి నిషేధించిన లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని మిశ్రీ తెలిపారు. టీఆర్ఎఫ్ గురించి, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలు చిన్నచిన్న గ్రూపుల ద్వారా కార్యకలాపాలు సాగిస్తున్న తీరుపై భారత్ ఇప్పటికే ఐరాసకు ఆధారాలు సమర్పించిందని గుర్తుచేశారు. పహల్గామ్ దాడి ఘటనపై ఐరాస భద్రతా మండలి ఏప్రిల్ 25న విడుదల చేసిన ప్రకటనలో టీఆర్ఎఫ్ ప్రస్తావనను తొలగించేందుకు పాకిస్థాన్ ఒత్తిడి తెచ్చిందని ఆయన ఆరోపించారు. దాడి జరిగిన పక్షం రోజులు గడిచినా పాకిస్థాన్ తన భూభాగంలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదని, పైగా ఆరోపణలను తిరస్కరిస్తూ వస్తోందని విమర్శించారు. ? భారత్‌పై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల సమాచారంతో, వాటిని నిరోధించేందుకే ఈ దాడులు చేపట్టాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.

**- ఆపరేషన్ సిందూర్" వివరాలు వెల్లడించిన సైనిక అధికారులు**

కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, మే 6-7, 2025 అర్ధరాత్రి 1:05 నుంచి 1:30 గంటల మధ్య "ఆపరేషన్ సిందూర్" నిర్వహించినట్లు తెలిపారు. పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేకూర్చేందుకే ఈ ఆపరేషన్ చేపట్టామన్నారు. పాకిస్థాన్, పీఓజేకేలలో దశాబ్దాలుగా ఉగ్రవాద మౌలిక సదుపాయాలు నిర్మించుకున్నారని, వీటిలో రిక్రూట్‌మెంట్ కేంద్రాలు, శిక్షణా ప్రాంతాలు, లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయని వివరించారు. పక్కా నిఘా సమాచారంతో, పౌరులకు ఎలాంటి నష్టం కలగకుండా అత్యంత జాగ్రత్తగా లక్ష్యాలను ఎంచుకున్నట్లు తెలిపారు.

**- ధ్వంసం చేసిన ఉగ్ర శిబిరాలు:**

**- పీఓకేలో:**

- సవాయ్ నాలా: ముజఫరాబాద్, ఎల్‌ఓసీకి 30 కి.మీ. దూరం, లష్కరే తోయిబా శిక్షణా కేంద్రం. సోన్‌మార్గ్, గుల్మార్గ్, పహల్గామ్ దాడుల ఉగ్రవాదులకు ఇక్కడే శిక్షణ.

2లో..

## రాష్ట్రపతితో ప్రధాని మోదీ భేటీ

**- ఆపరేషన్ సింధూర్ పరిస్థితి వివరణ**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు బుధవారం తెల్లవారుజామున కచ్చితమైన దాడులు నిర్వహించాయి. ఈ కీలక పరిణామం అనంతరం,

2లో..

## మంత్రులు, అధికారుల విదేశీ పర్యటనలు రద్దు

**- అత్యవసర మెడిసిన్ తగినంత సిద్ధం చేసుకోండి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దేశప్రజలంతా ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. దేశ భద్రత, ప్రజల సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్రం తరపున చేపట్టాల్సిన చర్యలపై సీఎం కీలక సూచనలు చేశారు. ఈ సమయంలో ప్రజలకు మనమంతా భారత సైన్యంతో ఉన్నామనే స్పష్టమైన సందేశం వెళ్లాలన్నారు. రాజకీయాలకు, పార్టీ లకు తావు లేకుండా మొత్తం యంత్రాంగం ఒక్కటిగా పని చేయాలని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో

2లో..

## చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు "ఆపరేషన్ సిందూర్" కొనసాగాలి

**- గాంధీ మార్గంలో నడిచినందుకే మన దేశానికి ఈ గతి పట్టింది**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ చూపిన శాంతి, అహింస మార్గంలో నడుస్తూ, శాంతి మంత్రం జపించినందుకే భారత్‌కు ఈరోజు ఈ గతి పట్టిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. 1990 నుంచి కాశ్మీర్

2లో..

## చిన్న భద్రతాలోపం లేకుండా ఏర్పాట్లు

**- ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** 'ఆపరేషన్ సిందూర్' అనంతర సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. సమీక్షకు సిఎస్, డీజీపీలతో పాటు టూరిజం, ఎండోమెంట్, డిజాస్టర్ మేనేజ్మెంట్, హెల్త్, ఆర్ అండ్ బి తో పాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీసుకుంటున్న భద్రతా చర్యలు, సన్నద్ధతపైనా అలాగే మాక్ డ్రిల్స్ నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించడంపైనా చర్చించారు. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై మాట్లాడారు. ఈ సమీక్షలో ఆయా విభాగాలు తమ సన్నద్ధతను సమావేశంలో వివరించాయి. అనంతరం సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో అన్ని స్థాయిల్లో అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలి. కేంద్రం సైతం రాష్ట్ర ప్రభుత్వాల సన్నద్ధతపై పలు సూచనలు చేసింది. వాటిని పూర్తిగా అమలు చేయాలి. ఇలాంటి సమయంలో అన్ని శాఖలు అత్యంత సమన్వయంతో పనిచేయాలి. ప్రజలు ఆందోళన చెందకుండా చూడాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇలాంటి సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా చూడాలి. ఎవరైనా

2లో..

## మోగిన సైరన్..

**ఆపరేషన్ అభ్యాస్ సక్సెస్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో హైదరాబాద్ లో నాలుగు ప్రదేశాలలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో పౌర మాక్ డ్రిల్ నిర్వహించారు. రెండు నిమిషాలు సైరన్ తో ఈ డ్రిల్ ప్రారంభమైంది. ఈ డ్రిల్ కు ప్రజల నుంచి విశేష ప్రతిస్పందన లభించింది. అత్యవసర పరిస్థితుల్లో పౌరులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులు ప్రదర్శనల ద్వారా వివరించారు. సికింద్రాబాద్, కంచన్ బాగ్, గోల్కొండ, మౌలాలీ లో ప్రధానంగా జరిగిన ఈ మాక్ డ్రిల్ లో పోలీస్, భద్రతా దళాలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు కమాండ్ కంట్రోల్ నుంచి ఈ విన్యాసాన్ని పర్యవేక్షించారు.

2లో..

## భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు ఉగ్రవాదులు మాత్రమే

- 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్న రాజ్‌నాథ్ సింగ్
- రాత్రికి రాత్రే మన సైనికులు ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేత దాడులు
- పహల్గామ్ దాడి సూత్రధారులనే లక్ష్యంగా చేసుకుని మట్టుబెట్టామని వెల్లడి

2లో..



## నాలో మార్పు తెచ్చింది చంద్రబాబే

**- జగన్ కీలక ప్రకటన**



అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. వైసీపీలో మాజీ ఉద్యోగ సంఘాల నేతలు చేరారు. పార్టీ నేతలతో జగన్ ఇక నుంచి తనలో పూర్తి మార్పు చూస్తారని స్పష్టం చేసారు. చంద్రబాబు పాలన చూసిన తరువాత తాను మారక తప్పని పరిస్థితి ఏర్పడిందని జగన్ వ్యాఖ్యానించారు. తన కోసం మద్దతుగా నిలిచిన వారికి వేధిస్తున్నారని వారి కోసం తాను అండగా నిలబడతానని జగన్ హామీ

2లో..

## కర్రెగుట్టలో భారీ ఎన్ కౌంటర్

**- 22 మంది మావోయిస్టులు మృతి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా రెడ్ అలర్ట్ ఉన్న నక్సలైట్ నేతలు, హిద్మా వంటి అగ్రశ్రేణి మావోయిస్టులను పట్టుకోవడమే టార్గెట్ గా 'ఆపరేషన్ కగార్' కొనసాగుతోంది. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), కోబ్రా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్‌కు

2లో..

## ఆపరేషన్ సిందూర్‌కు మీరే సమాధానం చెప్పండి

**- పాకిస్తాన్ ఆర్మీకి సలహా ఇచ్చిన పాక్ ప్రధాని**

2లో..



## ఉద్రిక్తతలు పెంచే ఉద్దేశం మాకు లేదు

**- పాకిస్థాన్ చర్యలను తిప్పికొట్టేందుకు భారత్ సిద్ధం**

2లో..



## ఆర్మీ రైళ్ల కదలికలపై పాకిస్థాన్ గూఢచార వర్గాల నిఘా

**- అనధికార వ్యక్తులతో సమాచారం పంచుకోవద్దన్న రైల్వే బోర్డు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశ భద్రతకు సంబంధించిన కీలకమైన సైనిక రైళ్ల రాకపోకల వివరాలపై పాకిస్థాన్ గూఢచార సంస్థలు దృష్టి సారించినట్లు సమాచారం అందడంతో భారతీయ రైల్వే శాఖ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ఎలాంటి రహస్య సమాచారాన్ని అనధికార వ్యక్తులతో పంచుకోవద్దని రైల్వే బోర్డు తమ ఉద్యోగులను హెచ్చరించింది. పహల్గామ్ ఉగ్రదాడి

2లో..

ప్రజాప్రశ్న



## పహల్గామ్ దాడికి ప్రతీకారంగా

# ‘ఆపరేషన్ సిందూర్’

– సయ్యద్నా బిలాల్ క్యాంప్: ముజఫరాబాద్, జైషే మహ్మద్ స్టేజింగ్ ఏరియా, ఆయుధాలు, పేలుడు పదార్థాల శిక్షణ.– గుల్‌పుర్ క్యాంప్: కోట్లి, ఎల్‌ఓసీకి 30 కి.మీ. దూరం, లష్కరే తోయిబా స్థావరం. పూంఛ్, తీర్థయాత్రికుల బస్సు దాడి ఘటనలకు ఇక్కడి నుంచే ప్రణాళిక.
– బర్నాలా క్యాంప్: బింబర్, ఎల్‌ఓసీకి 9 కి.మీ. దూరం, ఆయుధాలు, ఐఈడీ, జంగిల్ సర్వైవల్ శిక్షణ.– అబ్బాస్ క్యాంప్: కోట్లి, ఎల్‌ఓసీకి 13 కి.మీ. దూరం, లష్కరే తోయిబా ఫ?దాయీన్ శిక్షణ, సామర్థ్యం 15 మంది ఉగ్రవాదులు.

### పాకిస్థాన్‌లో:

– సజ్జల్ క్యాంప్: సియాల్‌కోట్, అంతర్జాతీయ సరిహద్దుకు 6 కి.మీ. దూరం. సాంబా కథువాలో పోలీసుల హత్యకు పాల్పడ్డ ఉగ్రవాదులకు ఇక్కడే శిక్షణ.– మెహమూనా జాయా క్యాంప్: సియాల్‌కోట్, అంతర్జాతీయ సరిహద్దుకు 18–20 కి.మీ. దూరం, హిజ్బుల్ ముజాహిదీన్ క్యాంప్. పఠాన్‌కోట్ వైమానిక స్థావరం దాడికి ఇక్కడే ప్రణాళిక.– మర్కజ్ తోయిబా: మురిద్కే, అంతర్జాతీయ సరిహద్దుకు 18–25 కి.మీ. దూరం. 2008 ముంబై దాడుల ఉగ్రవాదులకు, అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్‌లీలకు ఇక్కడే శిక్షణ. –మర్కజ్ సుభాన్ అల్లా: బహవల్‌పూర్, అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ. దూరం, జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం, రిక్రూట్‌మెంట్, శిక్షణ కేంద్రం. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ, ఈ దాడుల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆయుధాలను ఉపయోగించామని, లక్ష్యంలోని నిర్దిష్ట భవనాలను మాత్రమే ధ్వంసం చేశామని, తద్వారా సాధారణ పౌరులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తపడ్డామని తెలిపారు. ఎలాంటి సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేశారు. భారత సాయుధ బలగాలు ఎంతో సంయమనం పాటించాయని, అయితే పాకిస్థాన్ వైపు నుంచి ఎలాంటి దుస్సాహస చర్యలు జరిగినా వాటిని తిప్పికొట్టేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో దోషులు, సూత్రధారులు, నిధులు సమకూర్చినవారు, ప్రాయోజకులను బాధ్యులను చేసి చట్టం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కూడా నొక్కిచెప్పిందని, భారత్ చేపట్టిన ఈ తాజా చర్యలను ఆ కోణంలోనే చూడాలని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పేర్కొన్నారు. ఈ చర్య ఆచితూచి తీసుకున్నదని, ఉద్రిక్తతలను పెంచేది కాదని, దామాషా ప్రకారం, బాధ్యతాయుతంగా వ్యవహరించామని ఆయన తెలిపారు.

# రాష్ట్రపతితో ప్రధాని మోదీ భేటీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో చేపట్టిన ఈ సైనిక చర్యకు సంబంధించిన వివరాలను ప్రధాని రాష్ట్రపతికి వివరించారు. ఈ దాడుల్లో భాగంగా, పాకిస్తాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం) వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది కీలక స్థావరాలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది.

ధ్వంసం చేసిన వాటిలో ఉగ్రవాద సంస్థల ప్రధాన కార్యాలయాలు, శిక్షణా కేంద్రాలు కూడా ఉన్నాయని తెలిసింది. భారతదేశంపై ఉగ్రదాడులకు ప్రణాళికలు రచించడం, వాటిని నిర్దేశించడం వంటి కార్యకలాపాలు ఈ కేంద్రాల నుంచే జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతోనే సైన్యం ఈ దాడులు చేపట్టింది. రెండు వారాల క్రితం జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఒక నేపాల్ దేశస్థుడితో సహా 26 మంది అమాయక పౌరులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటన జరిగిన అనతికాలంలోనే భారత సాయుధ దళాలు ఈ ప్రతిదాడులకు దిగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదని భారత్ మరోసారి స్పష్టం చేసినట్లయింది.

## మంత్రులు, అధికారుల

# విదేశీ పర్యటనలు రద్దు

పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు.

### మంత్రులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలి..

మంత్రులు, ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షల్లో పాల్గొనాలని, విదేశీ పర్యటనలు తక్షణమే రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని మూడు పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానించాలని ఆదేశించారు.

### అలాంటి పని చేస్తే కఠిన చర్యలు..

ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసర మెడిసిన్, ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని, బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిలువలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్స్ అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. భద్రత పెంచండన్నారు.

### ఆ సంస్థల వద్ద భద్రత పెంచండి..

అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని శాంతిభద్రతలకు భంగం కలుగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. నగరంలో ఉన్న అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల వద్ద భద్రత పెంచాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద దృష్టి సారించాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలని హిస్టరీ షీటర్ లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలించారు.

## భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు

# ఉగ్రవాదులు మాత్రమే

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత సైనికులు చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మన సైనికులు రాత్రికి రాత్రే అద్భుత పరాక్రమం ప్రదర్శించి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, “మన సైనికులు రాత్రికి రాత్రే అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై అత్యంత సాహసోపేతమైన దాడులు చేసి తమ సత్తా చాటారు. ఈ ఆపరేషన్‌లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, కేవలం ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు” అని వివరించారు.

పహల్గామ్‌లో అమాయక పౌరుల మరణానికి కారణమైన ఉగ్రవాదులనే మట్టుబెట్టామని ఆయన తెలిపారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదని, కేవలం ఉగ్రవాదులు మాత్రమేనని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. “ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులకు నా ధన్యవాదాలు. సరిహద్దు రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాం” అని ఆయన పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో, భారత సైన్యం ప్రతీకార చర్యలు చేపట్టింది. సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై సైన్యం పూర్తి కచ్చితత్వంతో దాడులు నిర్వహించినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైనిక సదుపాయాలపై ఎలాంటి దాడి జరగలేదని, తద్వారా ఉద్రిక్తతలు మరింత పెరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## చివరి ఉగ్రవాదిని ఏరివేసే వరకు

# “ఆపరేషన్ సిందూర్” కొనసాగాలి

పండిట్లను చంపడం నుంచి వారి అరాచకాలు పెరిగాయి. అంత్యక్రియలు చేయడానికి తీసుకెళ్తే అక్కడ సైతం మారణహోమం చేసి హిందువులను చంపేశారని పేర్కొన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో లో ఏపీకి చెందిన ఇద్దరు చనిపోయారు. చంపే ముందు వారిని మీరు హిందువులా కాదా అని అడిగి మారణహోమం చేశారని పవన్ కళ్యాణ్ అన్నారు. పాక్ ఉగ్రవాదులపై భారత ఆర్మీ చేపట్టిన చర్యలు ఇంకా కొనసాగుతాయన్నారు.

### పిచ్చి పిచ్చి పోస్టులు పెడితే చర్యలు

హైదరాబాద్‌లో బాంబు దాడులు జరిగినా దాని మూలాలు పాకిస్తాన్ లో ఉంటున్నాయి. కశ్మీర్ లోనే కాదు దేశంలో ప్రతిచోట జరిగే ఉగ్రదాడులకు పాక్ టెర్రరిస్ట్ సంస్థలే కారణం. ఇలాంటి దాడులు సహించలేక మోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు దేశం మొత్తం మద్దతు తెలుపుతుంది. దేశంలో ఏదైనా వ్యతిరేకంగా పోస్టులు పెట్టినా వారిపై ఫిర్యాదు చేయండి. సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లం అంటూ దేశ భద్రతకు, జాతీయ సమగ్రతకు వ్యతిరేకంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయి. సోషల్ మీడియాలో కుక్కల్లా ఏది పడితే అది మొరగకూడదని హెచ్చరిస్తున్నాం. భారత ఆర్మీకి, ఉగ్రవాదులపై పోరాటానికి చర్యలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వంపై పిచ్చి కూతలు కూసినా, ఏది పడితే అది మొరిగినా చర్యలు ఉంటాయని గుర్తుంచుకోవాలి.

### వారిని ఉద్దేశించి మాత్రమే మాట్లాడానన్న పవన్ కళ్యాణ్

భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, పాకిస్తాన్ కు మద్దతుగా కొందరు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. నేను వారిని మాత్రమే ఉద్దేశించి మాట్లాడాను . అందరు కాంగ్రెస్ నేతల గురించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. మతం ఆదారంగా ఎలాంటి వివక్ష ఉండకూడదు, దాడులు జరగడం దారుణమన్నారు. సెలబ్రిటీలు దేశాన్ని నడపటం లేదు. కేవలం ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు, నేతలు మాత్రమే పరిపాలన చేస్తున్నారు. సోషల్ మీడియాలో చేసే కామెంట్లతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం అనుకోవడం సరికాదు.నాన్ లోకల్ వాళ్లు ఎక్కువ ఉద్యోగాలు సాధిస్తున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం జరిగింది. వేరే ప్రాంతాల వారు ఇక్కడికి వస్తే వారికి అవకాశాలు లభిస్తే.. స్థానికులు నష్టపోతారు. అదే విధంగా బంగ్లాదేశ్ నుంచి రోహింగ్యాలు మన దేశంలోకి రావడం మరో పెద్ద సమస్యగా మారుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వీటన్నింటికి సరైన రీతిలో పరిష్కారం చూపిస్తుందని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ బలగాలు భింబర్, మురిద్కే, బహావల్‌పూర్, సియాల్‌కోట్, తెహ్రా కలాన్, కోట్లి, ముజఫరాబాద్‌లలోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి ధ్వంసం చేశాయి. జేషే మహ్మద్, లష్కరే తోయిబాతో పాటు హిజ్బుల్ ముజాహిద్దీన్ ట్రైనింగ్ క్యాంపులపై సైతం సైన్యం 25 నిమిషాల పాటు మెరుపు దాడి చేసి నాశనం చేసింది. నేడు మీడియాతో మాట్లాడుతూ కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, విదేశాంగ కార్యదర్శి ఆపరేషన్ సిందూర్ వివరాలు వెల్లడించారు.

# నాలో మార్పు తెచ్చింది చంద్రబాబే

ఇచ్చారు. వచ్చే ఏడాది పార్టీ ప్లీనరీ నిర్వహిద్దామని జగన్ చెప్పుకొచ్చారు. పార్టీ నిర్మాణం పూర్తి చేస్తూ నే ఇక జనంలోనే ఉండేలా కార్యాచరణ ఖరారు చేస్తామని జగన్ వెల్లడించారు.

### మన పరిస్థితే ఇలా ఉంటే

పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులతో భేటీ మాజీ సీఎం జగన్ భేటీ అయ్యారు. తాజా రాజ కీయ పరిణామాలు సహా పార్టీ భవిష్యత్తు కార్యక్రమాలపై వైయస్ జగన్ వారితో చర్చించారు. వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. కేసులకు భయపడితే రాజకీ యాలు చేయలేమన్నారు. పార్టీని పూర్తిగా బలోపేతం చేయడం మీద మనం ప్రధానంగా ధ్యాస పెట్టామని వివరించారు. పార్లమెంటరీ పరిశీలకులు జిల్లా అధ్యక్షులతో మమేకం అయి పని చేయా లన్నారు. పార్టీ కమిటీల నియామకాల్లో ఆయా జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని జగన్ సూచించారు. ప్రతి ఇంటికి పథకాలన్నీ చేర్చిన తర్వాత కూడా మన పరిస్థితే ఇలా ఉంటే, అన్ని రకాలుగా అబద్ధాలు చెప్పి మోసం చేసిన ఆయన పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించవచ్చంటూ జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు.

### ప్రజల్లో వ్యతిరేకత

కూటమి ప్రభుత్వం పైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని జగన్ చెప్పుకొచ్చారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతుభరోసా కనిపించడం లేదు. ప్రతి పథకం కనపడకుండా పోతోందని పేర్కొన్నారు. విచ్చల విడిగా అవినీతి జరుగుతోందని మండిపడ్డారు. రూపాయికే రూ.3 వేల కోట్ల విలువైన భూములు కట్టబెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబు రాజకీయాలను ఒక దారుణ మైన స్థాయికి తీసుకెళ్లారని వ్యాఖ్యానించారు. కేడర్ కూడా నా దగ్గర నుంచి చంద్రబాబు తరహా రాజకీయాలు ఆశిస్తున్నారని జగన్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబు హయాంలో ఈ ప్రభుత్వాన్ని చూసిన తర్వాత మనం కూడా మన ప్రయారిటీస్‌కు అనుగుణంగా కచ్చితంగా పని చేయాలన్నారు. చంద్రబాబు పాలన చూసిన తరువాత తనలోనూ మార్పు వచ్చిందని జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. జగన్ 2.0 ఖచ్చితంగా వేరే విధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

### వైసీపీలో చేరికలు

మాజీ సీఎం జగన్ సమక్షంలో పలువురు ఉద్యోగ సంఘాలకు చెందిన మాజీ నేతలు వైసీపీలో చేరారు. ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బీవీ సుబ్బారావు, ఏపీఎన్జీవో సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా మాజీ ఎన్జీవోస్ కార్యదర్శి బి.ఉమామహే శ్వరరావు, రెవెన్యూ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయసింహారెడ్డి, కృష్ణా జిల్లా ఎన్జీవోస్ సంఘం నాయకులు తోట సీతారామంజనేయులను మాజీ సీఎం జగన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషి చేస్తామ ని నేతలు వెల్లడించారు. ప్రభుత్వంపై ఉద్యోగ వర్గాల ఆలోచనల్లో మార్పు కనిపిస్తోందని నేతలు మాజీ సీఎం జగన్ కు వివరించారు.

## ఆర్మీ రైళ్ల కదలికలపై పాకిస్థాన్ గూఢచార వర్గాల నిఘా

తర్వాత ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. భారత సైనిక దళాలకు చెందిన ప్రత్యేక రైళ్ల కదలికలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సేకరించేందుకు ప్రయత్నించవచ్చని రైల్వే శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు మే 6వ తేదీన రైల్వే ఉద్యోగులందరికీ ఒక అధికారిక సలహా ప్రకటన (అడ్వైజరీ) జారీ చేసింది. ఇటువంటి సమాచారం బయటకు పొక్కితే అది జాతీయ భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.
రైల్వేలోని నిర్దేశిత మిలటరీ విభాగానికి చెందిన వారికి తప్ప, మరెలాంటి అనధికార వ్యక్తులకు సైనిక రైళ్ల సమాచారం అందించినా అది భద్రతా నియమాల ఉల్లంఘన కిందకే వస్తుందని రైల్వే బోర్డు తన సందేశంలో పేర్కొంది. “సైనిక రైళ్ల కదలికల సమాచారానికి ఉన్న ప్రాధాన్యం, తీవ్రత దృష్ట్యా దీనిపై రైల్వే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి” అని అన్ని రైల్వే జోన్ల ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్లకు రైల్వే బోర్డు ఆదేశాలు పంపించింది. ‘మిల్ రైల్’ అనేది భారతీయ రైల్వేల్లో ఒక ప్రత్యేక విభాగం. ఇది సైనిక దళాల వ్యూహాత్మక ప్రణాళికల అమలులో కీలక పాత్ర పోషిస్తుంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, యుద్ధ సమయాల్లో సైనికులను, భారీ యుద్ధ ట్యాంకులను, ఇతర ఆయుధ సంపత్తిని, సామగ్రిని తరలించేందుకు ఈ మిలటరీ రైళ్లను వినియోగిస్తారు. ఈ రవాణాకు సంబంధించిన సంప్రదింపులన్నీ రైల్వే బోర్డు ద్వారా కాకుండా నేరుగా ఈ సైనిక విభాగం ద్వారానే జరుగుతాయి. దీని ప్రధాన కార్యాలయం ఢిల్లీలోని సేనా భవన్‌లో ఉంది.

# మోగిన సైరన్.. ఆపరేషన్ అభ్యాస్ సక్సెస్

సంఘ వ్యతిరేక శక్తులు కాల్పులు జరుపుతూ భవనాల్లోకి చొరబడే దృశ్యాలు, మొదలైన వాటిని ఈ డ్రిల్ లో నమూనాగా ప్రదర్శించి చూపారు. డిఆర్డివో సమీపంలో 24 అంతస్థుల భవనంలో భవనం నుంచి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను ఏ విధంగా రక్షించాలనే ప్రదర్శనను కూడా చూపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన హైదరాబాద్ సిపి సివి ఆనంద్ కేంద్ర ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ నిర్వహించామని తెలిపారు. హైదరాబాద్లో మొత్తం నాలుగు చోట్ల మాక్ డ్రిల్ నిర్వహించామని, నాలుగు గంటలకు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అలర్ట్ ఇచ్చామన్నారు. రెండు నిమిషాల పాటు పోలీస్, ఫైర్ వాహనాలు, ఇండస్ట్రియల్ సైరన్ లు మోగాయి అని తెలిపారు.నాలుగు ప్రాంతాల్లో మిస్సైల్ ఎటాక్ జరిగినట్టు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సందేశం ఇచ్చామని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు ఈ మాక్ డ్రిల్ లో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఇక మిస్సైల్ ఎటాక్ జరిగిన ప్రాంతాలకు వెళ్లడంతో పాటు అక్కడ తక్షణం చేయవలసినటువంటి చర్యలు చేసి చూపించామని చెప్పారు.క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించడం ట్రాఫిక్ క్లియర్ చేయడం వంటి అనేక ఘట్టాలను నిజంగా జరిగితే ఏ విధంగా అయితే చేస్తామో అదే విధంగా చేసి చూపించామని పేర్కొన్నారు. ఈ మాక్ డ్రిల్ లో భాగంగా లా అండ్ ఆర్డర్ పోలీసులు క్రౌడ్ కంట్రోల్ చేశారని, ఈ మాక్ డ్రిల్ లోని అంశాలు ప్రజల్లో అప్రమత్తత పెంచడానికే అని పేర్కొన్నారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు . మాక్ డ్రిల్ లోని లోపాలను సమీక్షించుకుని మరింత అప్రమత్తంగా వ్యవహరించేలా చూస్తామన్నారు.

# ఉద్రిక్తతలు పెంచే ఉద్దేశం మాకు లేదు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతదేశానికి పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెంచుకోవాలన్న ఉద్దేశం ఎంతమాత్రం లేదని, అయితే పాకిస్థాన్ ఒకవేళ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా, వాటిని తిప్పికొట్టేందుకు, ధీటుగా ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉందని జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలపై భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ అనంతర పరిణామాలపై ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, బ్రిటన్, సౌదీ అరేబియా, జపాన్ సహా పలు దేశాలకు చెందిన జాతీయ భద్రతా సలహాదారులతో అజిత్ దోవల్ ప్రత్యేకంగా మాట్లాడారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత దళాలు జరిపిన కచ్చితత్వంతో కూడిన దాడుల గురించి, ఉద్రిక్తతలను మరింత పెంచకుండా ఉండేందుకు భారత్ తీసుకుంటున్న చర్యల గురించి వారికి సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగానే, భారత వైఖరిని ఆయన కుండబద్దలు కొట్టినట్లు తెలియజేశారు. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదని, దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే ఎంతటి చర్యలకైనా వెనుకాడబోమని పరోక్షంగా హెచ్చరించారు. “ఉద్రిక్తతలను పెంచాలన్నది మా ఉద్దేశం కాదు. అయితే, పాకిస్థాన్ గనుక ఏదైనా సాహసానికి ఒడిగడితే, పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. దానికి తగిన విధంగా, దృఢంగా ప్రతిస్పందించడానికి మేం సిద్ధంగా ఉన్నాం” అని దోవల్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థల నిర్మూలనే లక్ష్యంగా, ఆ దేశంలోని సాధారణ పౌరులకు ఎలాంటి హానీ కలగకుండా ఈ దాడులను అత్యంత కచ్చితత్వంతో, వ్యూహాత్మకంగా నిర్వహించామని కూడా ఆయన అంతర్జాతీయ ప్రతినిధులకు తెలియజేశారు.

# చిన్న భద్రతాలోపం లేకుండా ఏర్పాట్లు

తప్పుడు ప్రచారం చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. తీర ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. టీటీడీ వంటి చోట్ల ప్రత్యేక రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలి. 24 గంటలు అన్ని శాఖల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి’ అని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్ర సంస్థలకు అవసరమైన అన్నిరకాల సహకారం అందిస్తామని ఏ సమయంలో అయినా తమను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌కు మీరే సమాధానం చెప్పండి

ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు ఎలా స్పందించాలో తెలియక పాకిస్తాన్ సతమతమవుతోంది. ఉగ్రవాద క్యాంపులపైన దాడులు జరగడంతో పెద్ద ఎత్తున ఉగ్రవాదులు, వారి కుటంబసభ్యు లు చనిపోయారు. దీంతో భారత్ పై ఎలాంటి దాడులు చేయాలన్నదానిపై పాకిస్తాన్ ప్రధాని తేల్చుకోలేకపోతున్నారు. ఓ వైపు యుద్ధం వస్తే పాకిస్తాన్ సర్వనాశనం అవుతుంది. అందుకే ఆలోచిస్తున్నారు. అయితే తాజాగా ఆయన పై ఒత్తిడి పెరిగిపోవడంతో చివరికి భారత దాడులకు ప్రతిస్పందించే అధికారం పాకిస్తాన్ ఆర్మీకి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో భారతదేశం చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్‌కు ప్రతీకారం తీర్చుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం తన సైనిక దళాలను కోరింది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, దాని నియంత్రణలో ఉన్న కాశ్మీర్‌ను లక్ష్యంగా చేసుకుని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద సంఘటనకు భారతదేశం ప్రతిస్పందనగా ఈ దాడులు జరిగాయి. పహల్గామ్ దాడి జరిగిన దాదాపు రెండు వారాల తర్వాత భారత్ ఈ దాడులు చేసింది. ఈ ఆపరేషన్ నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వెంబడి ఉన్న ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుంది, ముఖ్యంగా పాకిస్తాన్ సైనిక స్థావరాలను తప్పించింది, మరింత సైనిక సంఘర్షణను రేకెత్తించకుండా ఉగ్రవాద శిబిరాలనే భారతదేశం కూల్చేసింది. పాకిస్తాన్ ఆర్మీ మాత్రం భారత్ పై ఎటాక్ చేయాలని ఉబలాటపడుతోంది. భారత్ ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేయలేదని పౌరుల నివాసాలపై దాడి చేసిందని పాకిస్తాన్ ఆరోపిస్తోంది. తమనుతాము రక్షించుకునే హక్కు ఉందని అవసరమైతే ఏదైనా ప్రతీకార చర్యలకు సిద్ధమయ్యేందుకు సాయుధ దళాలకు ఇప్పటికే అధికారం ఇచ్చింది. ప్రజల నుంచి వస్తున్న తీవ్ర వ్యతిరేక వైఖరి కారణంగా ఆర్మీకి ఈ అధికారం ఇచ్చినట్లుగా చెబుతున్నారు. మరోవైపు పాకిస్తాన్ ఒక భారతీయ దౌత్యవేత్తను పిలిచి, అధికారిక నిరసన నోట్‌ను అందజేసింది. సమాచార మంత్రి అతుల్లా తరార్ భారత దాడులకు ప్రతీకారం తీర్చుకునే పాకిస్తాన్ హక్కు ఉందని చెప్పుకున్నారు. పాకిస్తాన్ ప్రతిస్పందించే సామర్థ్యాన్ని తక్కువ అంచనా వేయవద్దని ఆయన భారతదేశాన్ని హెచ్చరించారు. ఇదంతా పాకిస్తాన్ ఆర్మీ వల్లనే జరుగుతోంది. పాక్ ఆర్మీ జనరల్ మునీర్ చేసిన కుట్ర కారణంగానే ఇదంతా జరుగుతోందని పాకిస్తాన్ లోనూ అనుమానాలున్నాయి. ఇప్పుడు పాకిస్తన్ ఆర్మీకి ప్రభుత్వం అనుమతి అనేది ఓ ప్రోటోకాల్ అని ఒక వేళ అనుమతి ఇవ్వకపోయినా ఆర్మీ తాను చేయాలనుకున్నది చేస్తుందని అంటున్నారు. పాకిస్తాన్ సరిహద్దులు ఇవతలకు వచ్చి ఏ చర్యలు తీసుకోవాలన్నా భారత విమానాలు రెడీగా ఉంటాయి. అవి తిరిగి వెళ్లడం కష్టం అనుకోవచ్చు.

# కర్రెగుట్టలో భారీ ఎన్ కౌంటర్

చెందిన బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం. ఘటనా స్థలంలో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ కీలక ఆపరేషన్‌ను ఏడీజీ వివేకానంద సిన్హా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెబుతున్నారు. సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర రాజ్ లు ఎప్పటికప్పుడు ఆపరేషన్ పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలోని బలగాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆధునిక సాంకేతికతతో డ్రోన్లు, సిగ్నలింగ్ టవర్లు ద్వారా మావోయిస్టుల కదలికలను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. మరోవైపు కే9, కే3 డాగ్ స్క్వాడ్ బృందాలు భూగర్భ బంకర్ల కోసం వెతుకులాట కొనసాగిస్తున్నాయి. మందుపాతరలు, ఐఈడీ బాంబులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలుస్తోంది.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- గంజాయి పంటను పట్టించండి బహుమతులు పొందండి
- గంజాయి పట్టిఇచ్చిన వారికి ప్రత్యేక బహుమతులు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల పరిధి లోగల దుబ్బాక, హొన్నజిపేట్, రామడుగు, గ్రామాలలో పోలీస్ సిబ్బంది, విడిసి ఆధ్వర్యంలో మారకద్రవ్యాలు, కల్తీ కల్లు, గంజాయి పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ధర్పల్లి పోలీసుల ఆధ్వర్యంలో మారకద్రవ్యాలు, కల్తీ కల్లు, గంజాయి లు నిషేధించాలని అని ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. క్రీడాకారులకు క్రికెట్ కిట్టు మహిళలకు రింగ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నార్కోటెక్ విభాగం డిఎస్పి ఉపేందర్ హాజరై మారక ద్రవ్యాలు , కల్తీ కల్లు తాగడం వలన జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కల్తీ కల్లు తాగడం వలన కూడా అందులో ఉన్న డ్రగ్ మానవ శరీరంపై ప్రభావం చూపుతోందని కల్తీ కల్లు కు బానిస అయ్యేలా చేస్తుందని అన్నారు. మారక ద్రవ్యాలకు కల్తీ కల్లుకు బానిసై కుటుంబాలకు దూరం కావద్దని కుటుంబాలను రోడ్డు పాలు చేయవద్దని అన్నారు. అందువలన కల్తీకల్లును నిషేధించాలని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే మారకద్రవ్యాల మత్తు పదార్థాలను అమ్మిన కొన్న చట్టారీత్యా నేరమని అన్నారు. మత్తు పదార్థాలు అమ్మే వ్యక్తులు కనబడితే



టోల్ ఫ్రీ నెంబర్ కు ఈ ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచబడుతుందని మత్తు పదార్థాలను నిషేధించాలని ప్రజలకు సూచించారు. గ్రామంలోని ప్రత్యేక యువకులకు, మహిళలకు, పిల్లలకు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఐ బిక్షపతి, ఎస్ ఐ రామకృష్ణ, సిబ్బంది ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పాకిస్తాన్‌కు భారత్ రిటర్న్ గిఫ్ట్..

పహల్గాం దాడి తర్వాత భారత్ ప్రతీకార చర్యకు పూనుకుంటుంది. ఈ దాడిలో అమాయకమైన భారత పౌరులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంతం చేసేలా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే భారత్ గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. అయితే ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న భారత్కు ఈ అర్ధరాత్రి యుద్ధం ప్రారంభించింది. విఆపరేషన్ సింధూర్' పేరుతో ప్రారంభించిన ఈ యుద్ధం లో భాగంగా ఉగ్రవాద శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. దీంతో చాలామంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే కవ్వింపు చర్యల్లో భాగంగా పాకిస్తాన్ సరిహద్దుల్లో కాల్పులకు తెగబడింది దాదాపు 12 రోజుల పాటు సంయమనం పాటించిన భారత్... ఆపరేషన్ సింధూర్ పేరిట పాక్ వెన్నులో వణుకు పుట్టించిందా. అర్ధరాత్రి 1.44 గంటలకు పాక్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత్ ఆర్మీ. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆర్మీ చేపట్టిన ఈ వైమానిక దాడులతో దాయాది దేశం ఉక్కిరిబిక్కిరవుతోంది. అయితే ఈ స్ట్రైక్స్ కేవలం టీజర్ మాత్రమేనని.. ఇది 'ఆపరేషన్ సింధూర్' మొదటి దశ మాత్రమేనా.! త్వరలో మరిన్ని దాడులు ఉండొచ్చంటూ సైన్యం నుంచి సంకేతాలు అందుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక పాక్ టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్‌ల ధ్వంసంతో దేశమంతా సంబరాలు జరుపుకుంటున్నారు ప్రజలు.అటు పాకిస్తాన్, పీఓకేలోని టెర్రరిస్టుల స్థావరాలే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'పై మిత్ర దేశాలకు భారత్ సమాచారం అందించింది. దాడుల అనంతరం అమెరికా, యూకే, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ సహా.. పలు దేశాల ప్రతినిధులకు, సీనియర్ అధికారులతో మాట్లాడారు ఉన్నతాధికారులు. టెర్రర్ క్యాంప్‌లపై దాడికి కారణాల్ని వివరించారు. టెర్రరిజాన్ని అంతమొందించాలనే ఈ స్ట్రైక్స్ చేసినట్టు వివరించారు. ప్రక్ ప్రజలకు ఎలాంటి హాని జరగలేదని చెప్పారు.జమ్ము కాశ్మీర్లోని పహల్గంలో ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రవాదులు ఆకస్మికంగా ఈ ప్రాంతానికి వచ్చి భారత పౌరులను నిర్దాక్షిణ్యంగా కాల్చివేశారు. అయితే ఇందులో మహిళలు విడిచిపెట్టి వారి భర్తలను కళ్లెదుటే కాల్చివేయడం కాల్చివేసింది. అంతేకాకుండా హిందువులు ఎవరు అని అడిగి మరీ చెప్పడం భారత్ ను దెబ్బ కొట్టడమే లక్ష్యమని అంటున్నారు. ఈ దాడి కేవలం కొందరిపై మాత్రమే కాదని యావత్ దేశంపై అని ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా అవసరమైతే యుద్ధం కూడా చేయాల్సి వస్తుందని ఇదివరకే చెప్పారు.అయితే తాజాగా ప్రారంభించిన యుద్ధానికి 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టారు. సింధూర్ అంటే కేవలం నామమాత్రమైన పేరు మాత్రమే కాదని, మహిళలు భర్తలకు ప్రతిరూపంగా నుదుటన కుంకుమను ధరిస్తారు. కానీ పహల్గాం లో మహిళలను విడిచిపెట్టి వారి భర్తలను చంపి వారి నుదుటన ఉన్న కుంకుమను చెరిపివేశారు. ఈ కుంకుమ మరోసారి చెరిగిపోకుండా ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యమని? అందుకే ఈ ఆపరేషన్కు.. 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టినట్లు చెబుతున్నారు. ఉగ్రవాదులను అంత చేసి మహిళల గౌరవాన్ని నిలబెడతామని ఈ సందర్భంగా ఈ ఆపరేషన్కు ఈ పేరు పెట్టినట్లు చెబుతున్నారు.యితే భారత్, పాకిస్తాన్ మధ్య ప్రధానంగా ఉన్న నది సింధూ నది. ఈ నది నీళ్లను ఆపివేయడంతో అసలైన యుద్ధం మొదలైందని.. అందుకే దీనికి ఆపరేషన్ సింధూర్ అని పేరు పెట్టినట్లు మరి కొందరు అంటున్నారు. కానీ ముఖ్యంగా మహిళల కోసమే ఈ పేరును నిర్ణయించినట్లు మరి కొందరు అంటున్నారు. ఏది ఏమైనా 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రారంభమైన ఈ యుద్ధంలో భారత్ పై చేయి సాధిస్తుందని నమ్మ పలుకుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఉగ్రవాదులపై మిస్సైల్స్ దాడి చేసిన వీడియోలు బయటకు వచ్చాయి. ఉగ్రవాదుల జాడ తెలుసుకున్న ఆర్మీ ఆ శిబిరాలను కుప్ప కూల్చేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నాయి. అయితే ఈ సమయంలో పాక్ చేస్తున్న కాల్పులను కూడా తిట్టుకొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా 'ఆపరేషన్ సింధూర్' విజయవంతం కావాలని యావత్ భారతదేశం కోరుకుంటుంది.ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్‌లోని అనేక ప్రదేశాలపై దాడి చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, ప్రజలకు ఇది జరగబోతుందని ముందే తెలుసునని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "ఓవల్ కార్యాలయంలోకి వెళ్తున్నప్పుడే మాకు ఈ విషయం తెలిసింది. గతంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ప్రజలకు ఏదో జరగబోతుందని తెలుసునని నేను అనుకుంటున్నాను. వారు చాలా కాలంగా పోరాడుతున్నారు. మీరు దీని గురించి ఆలోచిస్తే, వారు అనేక దశాబ్దాలు, శతాబ్దాలుగా పోరాడుతున్నారు. ఇది చాలా త్వరలోనే ముగుస్తుందని నేను ఆశిస్తున్నాను.'"మాకు ఎటువంటి అంచనా లేదు' ఇంతలో, భారత సైన్యం యొక్క 'ఆపరేషన్ సిందూర్' గురించి జూ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాట్లాడుతూ, "దీని గురించి మాకు తెలుసు. అయితే, ప్రస్తుతానికి మాకు ఎటువంటి అంచనా లేదు. మారుతున్న పరిస్థితి పర్యవేక్షిస్తున్నాము." అని అన్నారు.భారత సైన్యం చర్యపై రక్షణ మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ, "ఒక నేపాలీతో సహా 26 మంది మరణానికి ప్రతీకారంగా, భారతదేశం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది, ఇది అనాగరికమైన పహల్గామ్ ఉగ్రవాద దాడికి కచ్చితమైన సంయమనంతో కూడిన ప్రతిస్పందన. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై లక్ష్యంగా దాడులు జరిగాయి, సరిహద్దు ఉగ్రవాద ప్రణాళిక మూలాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ముఖ్యంగా, పాకిస్తాన్ సైనిక స్థావరం ఏదీ దెబ్బతినలేదు, ఇది భారతదేశం సంయమనంతో చేసిన దాడి.

# టేకులపల్లి మండలంలో 90 ఎకరాలకు ఎల్టీఆర్ కేసు

- గిరిజనేతరులతో రాజీ కోసం రంగంలోకి దిగిన గిరిజన ప్రజా ప్రతినిధులు
- ఎల్టీఆర్ కేసు రాజీ పడాలి లేదంటే మీ అంతు చూస్తాం అంటు బెదిరింపులు

**భద్రాద్రి కొత్తగూడెం** టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామం ఒక మారుమూల ఏజెన్సీ ప్రాంతం. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అనేక ఏజెన్సీ గ్రామాలలాగే కొప్పురాయి ప్రాంతం కూడా నేతల దయా దాక్షిణ్యాల కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికలప్పుడు తప్ప అధికారులు, నాయకులు దృష్టి పెట్టని ఆదివాసి ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతంలోకి ఎనబయ్యో దశకంలో ఆంధ్రకు చెందిన గుంటూరు ప్రాంతం నుండి అగ్ర వర్ణానికి చెందిన వారు వలస వచ్చారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వందల ఎకరాల రెవెన్యూ భూములను వారి కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అడిగేవారు లేకపోవడంతో మరో అగ్ర వర్ణానికి చెందిన కుటుంబాలను కూడా కొప్పురాయి ఏజెన్సీ ప్రాంతానికి ఆహ్వానించి ఇప్పటి వరకూ సుమారు నాలుగు వందల ఎకరాల వ్యవసాయ భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. తరతరాలుగా ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన ఆదివాసీలకు పట్టుమని ఐదెకరాలకు కూడా పట్టాలు లేకుండా జీవిస్తుండగా ఎనభయ్యో దశకంలో వలస వచ్చిన రెండు అగ్ర వర్ణ కుటుంబాలకు వారితో పాటు వచ్చిన వారి బంధువర్గాలకు ఒక్కొక్కళ్ళకు ఇరవై ఎకరాలకు పట్టాలు కలిగి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెవెన్యూ అధికారుల సహాయంతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి పట్టాలు పొందడమే కాకుండా అక్కడే పుట్టిపెరిగిన గిరిజనులు అడవికి వెళ్లే దారులను సైతం మూసి ఆదివాసీలపై దౌర్జనానికి దిగుతున్నారు. మామిడి, జామాయిల్ సాగు చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. వారి స్వాధీనంలో ఉన్న భూములలో నుండి ఆదివాసీలు నడవడానికి కూడా అనుమతించని అరాచక భూస్వామ్య వ్యవస్థ కొప్పురాయి రెవెన్యూ ప్రాంతంలో వెళ్ళూనుకుంది. గిరిజనులకు చెందవలసిన వందల ఎకరాలను ఆక్రమించుకుంటూ వారిపైనే దౌర్జన్యాలకు దిగుతున్న అగ్ర వర్ణ గిరిజనేతరులపై ఆదివాసులు కన్నెర్ర చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని పదకొండు కుటుంబాలపై ఫిర్యాదు చేయడంతో అందరికీ నోటీసులు వచ్చాయి. దీంతో బెంబేలెత్తిన గిరిజనేతరులు రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ అన్యాయపు రాజీ ప్రయత్నంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి కుల పెద్దలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

**రాజీ పడాలని ఒత్తిడి చేస్తున్నారు: ఎల్టీఆర్ ఫిర్యాదు దారులు**

ఈ కేసును వాపస్ తీసుకోకపోతే గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన మా గిరిజనులను మా పైకి ఉసుకొలిపి మమ్మలను గ్రామ బహిష్కరణ చేస్తామని అంటున్నారని కన్నీరు మున్నీరు అయ్యారు. భారత రాజ్యాంగంలో గిరిజనలకు కల్పించిన హక్కులు, చట్టాలను రక్షించాల్సిన అధికార పార్టీ నాయకులే ఈ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ ఎల్టీఆర్ కేసు పెట్టిన గిరిజనులను భయపెడుతూ వందలాది ఎకరాలు ఆక్రమించుకున్న గిరిజనేతరులకు గిరిజననాయకులే వత్తాసు పలకటం తగదన్నారు. ఇది జాతి ద్రోహం అని, తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడం అంటే ఇదే అన్నారు. గిరిజన చట్టాలపై పోరాటం చేస్తున్న మాకు వీరి వల్ల ప్రాణహాని ఉందని తెలిసి కూడా పోరాడుతున్నామని ఇది కేవలం భూపోరాటమే కాదని గిరిజనుల ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని ఇందులో తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గిరిజన సంఘాలు, మేధావులు మీడియా గిరిజనులకు అండగా ఉండాలని కోరారు.

## ఇక భారత్ పై ఏమాత్రం జాలి చూపను

- భారత్‌పై తప్పక ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు.?
- మసూద్ అజార్ సంచలన లేఖ విడుదల



**హైదరాబాద్** చనిపోయాడని అనుకున్న మసూద్ అజార్ రాసిన లేఖ సంచలనం ఆపరేషన్ సిందూర్ లో భాగంగా బవహల్పూర్ లోని జైష్-ఎ-మహమ్మద్ ప్రధాన స్థావరం అయిన సుభాన్ అల్లా కాంప్లెక్స్‌పై ఇండియన్ ఆర్మీ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో జైష్-ఎ-మహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబానికి చెందిన మొత్తం 14 మంది కుటుంబ సభ్యులు హతమయ్యారు. అందులో అతడి అక్క, బావ, మేనల్లుడు, భార్య కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోడీ పై విషం కక్కుతూ.. మసూద్ అజార్ సంచలన లేఖ విడుదల చేశాడు. అందులో తాను కూడా చనిపోయి ఉంటే బాగుండేదని ప్రస్తావించాడు. ప్రధాని మోడీ కశ్మీర్ విషయంలో అన్ని నియమాలను ఉల్లంఘించారని ఆక్రోశించారు. భారత్‌పై తప్పక ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు జారీ చేశాడు. ఇక భారత్‌పై ఏ మాత్రం జాలి చూప బోమని బీరాలు పలికాడు. భయం లేదు.. నిరాశ లేదు.. దుఃఖం లేదంటూ చనిపోయాడని అనుకున్న మసూద్ అజార్ రాసిన లేఖ ప్రస్తుతం సంచలనం సృష్టిస్తోంది.

## మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి

- ఎల్బి స్టేడియం ముందు దామోదరం సంజీవయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన
_ మంత్రి పొన్నం ప్రభాకర్.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విహెచ్.. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

**హైదరాబాద్** మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ దామోదరం సంజీవయ్య 53 వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ చాంపియన్ ఆనాడే ఒక నిరుపేద దళితడిని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడిని చేసింది. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల నాయకుడిగా దామోదరం సంజీవయ్య మా అందరికీ ఆదర్శం. వారి పేరు ను కర్నూలు జిల్లాకి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి లేఖ రాస్తాం. తెలంగాణ ముఖ్యమంత్రి ద్వారా కూడా లేఖ రాసి దామోదరం సంజీవయ్య పేరు పెట్టేలా చర్యలు తీసుకుంటా. వారు ఉమ్మడి రాష్ట్రంలో కర్నూలు జిల్లా కు సంబంధించిన వారైనా వారు చూపిన సామాజిక మార్గదర్శకత్వాన్ని ముందుకు తీసుక పోతున్నాం.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- డీఎస్పీ శ్రీధర్ రెడ్డి
- శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కటాక్షంతో ప్రజల సుభిక్షంగా ఉండాలి
- ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు
- వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలకు పోటెత్తిన జనం
- కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**సూర్యాపేట :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సిఐ రజిత రెడ్డి లుఅన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా కోదండరామ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతాను నురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు మంచి కోసం జరిగే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం నాగు బండి వీరయ్య భద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ధర్మపత్ని ఎర్ర భారతమ్మ వారి కుమారులు ఎర్ర శ్రీనివాసరావు ఎర్ర చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు జ్యోతి, వశిష్ట ,గాయత్రి ,అనూష, విదిజ్ఞ చారు హాసినిల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సిఐ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గరిని శ్రీధర్ రాయపూడి వెంకటనారాయణ పైడిమర్రి నారాయణరావు జిల్లా జనార్ధన్ బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఉద్రిక్తంగా భారత్, పాక్ నియంత్రణ రేఖ ప్రాంతం

న్యూఢిల్లీ భారత్, పాక్ నియంత్రణ రేఖ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. భారత్ సరిహద్దు చెక్ పోస్టులు లక్ష్యంగా పాక్ కాల్పులు జరుపుతుంది. కశ్మీర్ సహా సరిహద్దు ప్రాంతాల్లో విచ్చలవిడిగా పాక్ రేంజర్ల కాల్పులు జరిగాయి. పాకిస్థాన్ లో ఉగ్రవాద స్థావరాలను భారత్ ధ్వంసం చేసినప్పటి నుంచి పాక్ కాల్పులు మొదలు పెట్టింది. సుమారు 8 మంది పౌరులు మరణించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పలువురు సైనికులు కూడా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ..

## పాక్‌లో కీలక ఎయిర్ పోర్టులు మూసివేత

ఇస్లామాబాద్ పాకిస్థాన్ లో కీలక విమానాశ్రయలను మూసివేసారు. పాకిస్థాన్ లో 48 గంటల పాటు ఎయిర్ పోర్టులు మూసివేసారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్ లో ఎమర్జెన్సీ ప్రకటించారు.

## ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా కుండపోత వాన

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా కుండపోత వాన కురిసింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం కలిగింది. విజయవాడ బెంజ్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, బస్టాండ్ దగ్గర లో బ్రిడ్జి, జమ్మిచెట్టు సెంటర్, మొగల్రాజపురంలో రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. నందిగామ, చందర్లపాడు మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. ఏటూరు గణేష్ ఆలయంలో ధ్వజస్తంభం విరిగిపడింది. పలుచోట్ల నేలకొరిగిన చెట్లు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది.

## నూతన హంగులతో శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణం

- నాడు అరాచకం నేడు అభివృద్ధి పథం
- గుంటూరులో శంకర్ విలాస్ పై వంతెన (ఆర్వోబీ) శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- ప్రజల దశాబ్దాల అవసరాన్ని గుర్తించి అందుకు బాటలు వేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు
- గుంటూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యుల భాగస్వామ్యాన్ని అభినందించిన మంత్రి దుర్గేష్

– దేశ సమైక్యత కోసం, రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చిన మంత్రి దుర్గేష్

**గుంటూరు :** ఎన్నో సవాళ్లను అధిగమించి గుంటూరు నగరంలో నూతన హంగులతో రూపుదిద్దుకుంటోన్న శంకర్ విలాస్ పైవంతెన (ఆర్వోబీ) నిర్మాణం జిల్లా అభివృద్ధికి బాటలు వేయనుందని గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం గుంటూరు జిల్లాలోని శంకర్ విలాస్ పై వంతెన (ఆర్వోబి) శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుంటూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యుల భాగస్వామ్యాన్ని అభినందించారు. భవిష్యత్ అవసరాల మేరకు కొత్త ఆర్వోబీని నిర్మించాలన్న ప్రజల దశాబ్దాల అవసరాన్ని గుర్తించి అందుకు బాటలు వేసిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతో కాలంగా ప్రజలందరూ ఎదురుచూసిన బ్రిడ్జి నిర్మాణం చేయడం అసాధారణమైన విషయమన్నారు. చరిత్ర కలిగిన ఈ బ్రిడ్జి మరెన్నో కాలాల పాటు ప్రజలకు సేవలందిస్తుందన్నారు. గుంటూరు జిల్లా ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చొరవతో గుంటూరు ప్రజల చిరకాల వాంఛ నెరవేరడం, ప్రస్తుతం తాను గుంటూరు ఇంచార్జి మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమం జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఇక్కడి ప్రజాప్రతినిధులు చూపిస్తున్న కృషిని మంత్రి దుర్గేష్ కొనియాడారు. తద్వారా జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ప్రయోజనాల నేపథ్యంలో నిర్మించిన శంకర్ విలాస్ బ్రిడ్జికి సహకరించిన బాధితులకు ప్రత్యామ్నాయం చూపించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. బాధితుల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా అవకాశం కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకత్వానికి, విజన్ లేని నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. ప్రస్తుతం ఆ తేడా స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి దుర్గేష్ అన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో కక్ష సాధింపుకే ప్రాధాన్యమిచ్చారు తప్ప అభివృద్ధికి స్థానం ఇవ్వలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అరాచకం రాజ్యమేలిందన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం సరైన దార్శనికతతో, 20,30 ఏళ్ల తర్వాత రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందాలన్న సూక్ష్మ ప్రణాళికతో, అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలతో, ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను సమ్మిళితం చేసి నడుస్తోందని వెల్లడించారు. అందులో భాగంగా అధికారంలోకి వచ్చిన 10 నెలల కాలంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహకారం గురించి వివరించారు. ఈ సందర్భంగా దేశంలోనే నంబర్ 1 విజనరీగా పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకవైపు, పేదవారి కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి ముందడుగు వేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోవైపు, ప్రపంచంలోనే ఉక్కు మనిషిగా పేరొందిన నరేంద్రమోదీ నాయకత్వం ఇంకోవైపు..వీళ్లందరి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజినీర్ సర్కార్ గా పయనిస్తోందని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు.దేశ సమైక్యత కోసం, రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.

## అల్లూరి వర్ధంతి

**ఒంగోలు** మన్యం వీరుడు,స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మనందరం ముందుకు సాగాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని ఒంగోలులోని ఆయన విగ్రహానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పలు సంఘాల నేతలు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం మనందరికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురునిలిచి అడవి బిడ్డలకు అండగా నిలిచిన యోధుడు అల్లూరి అన్నారు. బ్రిటిష్ వారికి చెప్పి వారి ఆయుధాలు కొల్లగొట్టిన మొనగాడు సీతారామరాజు అన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ, అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి అన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చేసిన త్యాగాలు వెలకట్టలేనివన్నారు.

# రేవంత్ ఫ్రస్టేషన్ దేనికి

**హైదరాబాద్ :** " నన్ను ఎవడూ నమ్మడం లేదు. అప్పులు పుట్టే పరిస్థితి లేదు. చివరికి బ్యాంకులు కూడా దొంగలను చూసినట్టు చూస్తున్నాయి. ఏ ప్రజా పథకం రద్దు చేయాలో మీరే చెప్పండి. వస్తున్నా ఆదాయం పింఛన్లకు, జీతాలకు, పాత అప్పుల వడ్డీలు కట్టడానికే సాలుతోంది"ఇవీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై చేసిన వ్యాఖ్యలు. ఒక రకంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసినట్టుగా ఆయన ప్రకటించారు.. ఇది రేవంత్ రెడ్డి అనుభవలేమి, కెసిఆర్ చేసిన రుణాలకు ఇది ఒక మచ్చు తునక. అయితే రేవంత్ రెడ్డి పదేపదే కేసీఆర్ వల్లే ఇదంతా అని చెప్తే జనాలు నమ్మే పరిస్థితి లేదు. స్థూలంగా చెప్పాలంటే ఇది రేవంత్ రెడ్డి చేత కానితనానికి నిదర్శనం. "వాస్తవానికి మూడు లక్షల కోట్ల అప్పు ఉందని అప్పుడు చెప్పారు. ఇప్పుడేమో అది 8.5 లక్షల కోర్టుగా కనిపిస్తోందని" రేవంత్ రెడ్డి నిర్వేదం వ్యక్తం చేస్తున్నాడు. ఇది ఒక రకంగా డిబేటబుల్ ప్రశ్న అయినప్పటికీ.. ఎన్నికల సమయంలో అన్ని హామీలు ఇచ్చినప్పుడు రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి అవగాహన లేదా.. అంటే జనం ఓట్లు వేసిన తర్వాత.. తీరికగా ఇలాంటి సమాధానం చెబుదామని అనుకున్నారా.. జనాన్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇలా మాట్లాడటం దీనికి సంకేతం.. అసలు ఈ జాబితాలో భారత రాష్ట్ర సమితి.. కాంగ్రెస్ పార్టీ రెండూ ఒకే తానులో ముక్కలు కదా. 2023 ఎన్నికల్లో కేసీఆర్ కూడా ఇలాంటి పథకాలే బొచ్చెడు అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టాడు. పోనీ అధికారంలోకి వస్తే కేసీఆర్ వీటన్నిటిని అమలు చేసేవాడా? తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే సత్తా లేదని రేవంత్ రెడ్డి అంటున్నాడు. ఇదే మాట మీద రేవంత్ రెడ్డి నిలబడి ఉంటాడా.. దాదాపు అసాధ్యం. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీకి కొంతలో కొంత ఆర్థిక సర్దుబాటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ మాత్రమే. కర్ణాటక నుంచి పెద్దగా ఫాయిదా లేదు. హిమాచల్ ప్రదేశ్ నుంచి అంతగా హార్దిక భరోసా ఉండదు. సో ఏతా వాతా చూస్తే రేవంత్ రెడ్డి కంటే ముందు మీనాక్షి నటరాజన్ తెర ముందుకు వస్తుంది.. అధికారులతో భేటీలు పెడుతుంది. అధికారం ముఖ్యం.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రేవంత్ రెడ్డి ముందు ఒక ఫైల్ పెడుతుంది. చివరికి ప్రభుత్వమే రాజీ పడాలి. సరెండర్ అవ్వాలి. ఎందుకంటే ఉద్యోగులతో ఏ ప్రభుత్వం కూడా యుద్ధాన్ని కోరుకోదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో చేసేది కూడా అదే.తమిళనాడు ముఖ్యమంత్రిగా జయ లలిత ఉన్నప్పుడు.. ప్రభుత్వ ఉద్యోగులకు చుక్కలు చూపించింది. ఉద్యోగులను తన కాళ్ళ మీద పడేవిధంగా చేసుకుంది. అయితే ఈ ఉదంతం రేవంత్ రెడ్డికి తెలియదా? రేవంత్ రెడ్డికి ఎవరూ చెప్పడం లేదా.. ఒకవేళ చెప్పిన రేవంత్ రెడ్డి వినిపించుకునే పరిస్థితి లేదా.. ప్రభుత్వ ఉద్యోగులు అంటే ఈ రాష్ట్రమనే కాదు దేశంలోని అని రాష్ట్రాలకూ ఒకరకంగా వాళ్ళు అల్లుళ్లు. ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ.. లోకం సర్వనాశనమైనా సరే.. రైతులు ఆత్మహత్య చేసుకున్నా.. మిడిల్ క్లాస్ ప్రజలు కన్నీళ్లు పెడుతున్నా.. నిరుద్యోగులు అవస్థలు పడుతున్నా.. జానే దాన్. ఎవడు ఎక్కడికి పోయినా పర్వాలేదు.. మేం చల్లగా ఉంటే చాలు అనుకునే ధోరణి ఉద్యోగులది.. ఇంత స్థాయిలో జీతాలు తీసుకుంటున్నప్పటికీ ఉద్యోగులలో జవాబు దారితనం ఉందా అంటే? వీసమెత్తు కూడా ఉండదు. పైగా ఉద్యోగుల జీతాల కోసమే రాష్ట్రాల ఆదాయంలో పావు వంతు వెళ్తోంది.. అనేక కేసుల్లో పట్టుబడుతున్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులు తాము పనితీరు మార్చుకుంటామని.. అవినీతికి పాల్పడమని ఇంతవరకు చెప్పిన దాఖలాలు లేవు. పోనీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించిన రేవంత్ రెడ్డి ఉద్యోగుల మీద ఎప్పుడైనా దృష్టి సారించాడా? లేదా అవినీతి కేసుల్లో సీరియస్ గా ఎఫర్ట్ పెట్టాడా? ఇంతవరకు ఒక్కరికైనా శిక్ష పడిందా? కనీసం ఒక అవినీతి అధికారైన జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడా.. వందల కోట్లు మింగినా.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినా.. ఇప్పటికీ అదే డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ పేరుతో కేసుల్ని పక్కదారి మళ్ళి ప్రయత్నమే జరుగుతుంది. చివరికి అవినీతి కేసుల్లో ఇరుక్కుపోయిన ఉద్యోగులను అదే పోస్టులలో నియమించి తరిస్తోంది ఈ ప్రభుత్వం. ప్రక్షాళన పక్కనపెట్టి.. చేయాల్సిన పనులను పక్కనపెట్టి.. నన్ను కోసుకున్నా రూపాయి కూడా లేదని రేవంత్ రెడ్డి చెప్పడం నిజంగా పాలన లేమితనం.. ఇక్కడ కేసీఆర్ గొప్పోడని కాదు. ఆయనేం శుద్ధ పుస అని కాదు. ఈ జాబితాలో అటు రేవంత్ రెడ్డి.. ఇటు కెసిఆర్ దొందూ దొందే!

# అందాల పోటీలకు భాగ్యనగరం ముస్తాబు

**హైదరాబాద్ :** మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ రెడీ అయింది. ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రస్తుతం సందడిగా మారింది, వివిధ దేశాల నుంచి అందాల పోటీదారులు ఇక్కడ దిగుతున్నారు. విదేశీ ప్రతినిధులకు తెలంగాణ సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. విమానాశ్రయంలో ప్రత్యేక లాంజ్‌లు, సమాచారం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేక చిహ్నాలతో కూడిన స్వాగత తోరణాలు ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి.. అటు.. మిస్ వరల్డ్ పోటీలపై అధికార, విపక్షాల మధ్య మాటలయుద్ధం కాక రేపుతోంది. ఈ క్రమంలో.. మంత్రి జూపల్లి కృష్ణారావు విపక్షాల విమర్శలపై స్పందించారు. తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించేందుకే మిస్ వరల్డ్ పోటీలు.. అంటూ.. అందాల పోటీలపై విపక్షాల కామెంట్స్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడుల సంగతి ఎలా ఉన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి మాత్రం షురూ అయింది. మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఇప్పటికే సుమారు 90 మంది పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారు. వారిలో మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాందుజ్ పెడ్రోసో, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే జాన్సన్‌వాన్ రెన్స్‌బర్గ్ వంటి వారు ఉన్నారు. పర్యాటక శాఖ అధికారులు వీరికి విమానాశ్రయంలో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, అనంతరం వారిని బస ఏర్పాటు చేసిన హోటళ్లకు తరలించారు.ఈ మిస్ వరల్డ్ పోటీల్లో పాకిస్తాన్ కూడా ప్రాతినిధ్యం వహిస్తోంది. మిస్ పాకిస్తాన్ కూడా ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నట్లు సమాచారం. ప్రపంచ సుందరీమణులతో హైదరాబాద్ కళకళలాడుతోంది, అంతర్జాతీయ స్థాయిలో నగరం ప్రతిష్టను పెంచే ఈవెంట్‌కు అంతా సిద్ధమైంది.ఈ నెల 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానుండగా.. 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలేతో ముగియనున్నాయి. అదే రోజు విజేతను ప్రకటిస్తారు. జూన్ 2న జరిగే తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో మిస్ వరల్డ్‌గా నిలిచిన సుందరీమణి పాల్గొంటారు. ఈ పోటీలకు 116 దేశాలకు చెందిన పోటీదారులు హాజరుకానున్నారు. దాంతో.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి హైదరాబాద్ హైటెక్స్ వరకూ బ్యానర్లు, కటౌట్లు కళకళలాడిపోతున్నాయి.మిస్ వరల్డ్ పోటీలో పాల్గొనేందుకు ప్రపంచ సుందరీమణులు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. మిస్ ఇండియా నందిని గుప్తా, మిస్ మెక్సికో సెర్వాన్‌టెస్, మిస్ బ్రెజిల్ జెస్సికా స్కాందుజ్, మిస్ సౌత్ ఆఫ్రికా జోయాలిజే సహా దాదాపు 90 మందికిపైగా పోటీదారులు హైదరాబాద్‌లో అడుగు పెట్టారు. వారికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పర్యాటక శాఖ అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, ఆ తర్వాత అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్స్‌కు తరలించారు. మిస్ వరల్డ్ పోటీలకు హాజరయ్యే టీమ్‌లు బస చేసేందుకు హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్స్‌లో ఏర్పాట్లు చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించి ఏర్పాట్లను టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి జూపల్లిని మిస్ ఇండియా, మిస్ మెక్సికో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇదిలావుంటే.. మిస్ వరల్డ్ పోటీలపై రాజకీయంగా దుమారం రేగుతోంది. అకాల వర్షాలతో అన్నదాత ఆగమవుతుంటే వారి గోడు పట్టదా అంటూ రేవంత్ ప్రభుత్వంపై విపక్షాలు మండిపడుతున్నాయి. అటు.. కశ్మీర్‌లో కల్లోలం చెలరేగితే అందాల పోటీలు నిర్వహిస్తారా అని హిందూ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అలాగే.. అందాల పోటీలను వ్యతిరేకిస్తూ మహిళా సంఘాలు ర్యాలీలు తీస్తున్నాయి.

# పలు ఉత్తరాది ప్రాంతాల విమానాలను రద్దు చేసిన ఎయిర్ ఇండియా




**రంగారెడ్డి** ఇండియా పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో ప్రముఖ ఎయిర్ ఇండియా కంపెనీ ఈరోజు నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుండి జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోద్పూర్, అమృత్సర్, భుజ్, జాంనగర్, చండీగఢ్, రాజ్కోట్ ప్రాంతాలకు తమ విమాన సర్వీసు నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. అమృత్సర్ నుండి విదేశాలకు వెళ్లే రెండు అంతర్జాతీయ విమానాలను కూడా ఢిల్లీ కి ఎయిర్ ఇండియా అధికారులు మార్చారు. ప్రస్తుతం యుద్ధమేఘాల పరిస్థితుల్లో ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నట్టు ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.

## భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై

# స్పందించిన ట్రంప్

**న్యూఢిల్లీ** మంగళవారం రాత్రి భారత్ చేపట్టిన అపరేషన్ సిందూర్ పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరు దేశాలు ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి. ఇరు దేశాల మధ్య పరిస్థితిలు చాలా దారుణంగా ఉన్నాయి.. భారత్, పాక్లు దశాబ్దాలుగా గొడవ పడుతున్నాయి. రెండు శక్తివంతమైన దేశాలు రోడ్లపైకి వచ్చి ఘర్షణ పడాలని ఎవరూ కోరుకోరు. ప్రపంచానికి శాంతి కావాలి.. ఘర్షణలు వద్దని అయన వ్యాఖ్యానించారు.

# మేడ్చల్ రైల్వే స్టేషన్ ముందు సిఐటియూ ధర్నా

**మేడ్చల్** రైల్వే రంగాన్ని ప్రైవేటుపరం చేయొద్దని సిఐటియు ఆధ్వర్యంలో మేడ్చల్ రైల్వే స్టేషన్ ముందు సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎం.నరేష్ మాట్లాడుతూ తక్కువ ఖర్చు గల రవాణా మార్గం, రైలు ప్రయాణం సాహిన్య ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, ముఖ్యంగా వలస కార్మికుల జీవితాలతో విడదీయలేనిదన్నారు. రోజుకు కోటీ యాభై లక్షల మందికి రవాణ సౌకర్యంగా ఉన్న రైల్వే రంగాన్ని పటిష్టంగా అమలు జరపకుండా ప్రభుత్వం బాధ్యత నుండి తప్పించుకుంటోందని ఆరోపించారు. కోవిడ్ తరువాత సాధారణ పాసెంజర్ రైళ్ల ను బాగా తగ్గించారని సుమారు 160 సర్వీసులు నిలిపివేశారని ఎక్స్ ప్రెస్ రైళ్లలో సాధారణ కంపార్ట్మెంట్ల సంఖ్య తగ్గిపోయిందని. వాటిస్థానంలో వందేభారత్ రైళ్లు మరియు డైనమిక్ ఛార్జీలు వంటి ఖరీదైన రైళ్లు ప్రవేశపెట్టారు విమర్శించారు. సీనియర్ సిటిజన్లు, పిల్లలు, వికలాంగులు మొదలైన వారికి ఇచ్చే రాయితీలు తొలగించబడ్డా యని రైల్వే స్టేషన్లు, రైళ్లు, ట్రాక్లు మొదలైనవి. గూడ్స్ షెడ్లు మొదలైన వాటి నిర్వహణ, పరిపాలన ప్రైవేటు కాంట్రాక్టర్కు కట్టబెడుతున్నారని ఆరోపించారు. 90 శాతం రైళ్లు, రైల్వేస్టేషన్లలో కనీస వసతులు లేవని. చర్లపల్లి వంటి రైల్వేస్టేషన్ లను అధునీకరించి సర్వీస్ చార్జీల పేరుతో దిగువ మధ్యతరగతి, సామాన్య ప్రజలపై, భారాలు మోపుతున్నారని. పార్కింగ్ ఫీజులు కూడా అందుబాటులో లేని పరిస్థితి నెలకొందని అన్నారు.రైల్వే ప్రైవేటికరణ వల్ల సరుకు రవాణా ఛార్జీలు పెరగటంతో వస్తువుల ధరలు పెరుగుతాయని. భద్రత పట్ల నిర్లక్ష్యం, కార్పొరేట్లకు లాభాలు పెంచటం కోసం రైల్వేలను కేంద్ర ప్రభుత్వం బరితెగించి ప్రైవేటీకరిస్తున్నదని ఆరోపించారు, రైల్వేల ప్రైవేటీకరణను ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కే.నర్సింగ్ రావు, ప్రశాంత్, రమేష్, కొమురయ్య, చెంద్రశేఖర్, ప్రేమలత, విజయలక్ష్మి, పూజ, వసంత, జ్యోతి, లత, మహేశ్వరి, చంద్ర, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కళ్లకు గంతలు కట్టుకుని సీహెచ్ వోల దీక్ష

**అమలాపురం** అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట సి హెచ్ ఓ లు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన దీక్షకు దిగారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పది రోజులుగా హెల్త్ ఆఫీసర్ల ఆందోళన కొనసాగుతోంది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన దీక్షకు దిగారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులతో సమానంగా 23% శాతం వేతన సవరణ జరపాలని డిమాండ్ చేసారు. క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి , నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని కోరుతూ ఆందోళనకు దిగారు. గత పది రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యర్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు సంఘ నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. వేతన సవరణ అంశం , పెండింగ్ బకాయిలు , 6 సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం పెరగక పోగా రెండు సంవత్సరాలుగా ఉన్న బకాయిలు కోసం, ఇన్సెంటివ్స్ విషయంలో కూడా ఉన్న అపోహలు తీసివేసి కేవలం సి హెచ్ ఓ చేసే పని ఆధారంగానే ప్రోత్సాహకాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా మా ఆవేదన పట్టించుకొని పరిష్కరించాలని అన్నారు.

# రాష్ట్రం ఒక గొప్ప నాయుకుడిని కోల్పోయింది

**రాయచోటి** రాష్ట్రం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, రాయచోటి టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు మరణం టిడిపి కి, జిల్లా ప్రజలకు తీరని లోటు అని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. వారు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణానికి చేరుకుని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు భౌతిక గాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాలకొండ రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేవలం ప్రజల కోసమే సుగవాసి పాలకొండ రాయుడు తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వ్యక్తి గొప్ప వ్యక్తిని అన్నారు. నాలుగు శతాబ్దాలుగా రాజకీయ జీవితం అనుభవించిన గొప్ప నాయకుడు పాలకొండ రాయుడు అని అన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ప్రజల కు సేవలందించారనీ గుర్తు చేశారు. ప్రజల కోసమే మొదటినుంచి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పాలకొండ రాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు పాలకొండ రాయుడు కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. టిడిపి తరపున, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల తరుపున పాలకొండ రాయుడు మరణం పట్ల సంతాపం తెలియజేస్తున్నామన్నారు. పాలకొండ రాయుడు కుటుంబానికి ఎల్లప్పుడూ టిడిపి అండగా ఉంటుందని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు లు తెలిపారు.

# గౌలిపుర స్లాటర్ హౌజ్‌ను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్

**హైదరాబాద్** పాతబస్తీ గౌలిపుర మేకల మండి కమేల స్లాటర్ హౌస్ ను జి.హెచ్.ఎం.సి. కమిషనర్ ఆర్. వి . కర్ణన్ పరిశీలించిన అనంతరం ఆరికటిక సంఘం నాయకులు. స్థానికుల తో స్లాటర్ హౌస్ నిర్మించి ఎన్ని సంవత్సరాలు అవుతుంది ప్రారంభం కాకపోవడానికి కారణాలు ఏమిటి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి కర్ణాన్ . అరె కటిక సంఘం నాయకులతో స్లాటర్ హౌస్ ను త్వరలోనే ప్రారంభం కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకన్న. గౌలిపుర కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి .స్థానిక నాయకుల తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# సైనికదాడలపై హర్షం

**సికింద్రాబాద్** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత ఆర్మీ దాడి చేసి గట్టిగా బుద్ధి చెప్పిందని సికింద్రాబాద్ లోని యువకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీలకతీతంగా యువకులంతా ఏకమై త్రివర్ణ పతాకాలతో సీతాఫలమండిలో ర్యాలీ నిర్వహించి, మిఠాయిలు తినిపించుకుంటూ జయజయ ధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది భాస్కర గిరి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరం పేరిట ఈ రోజు తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో మన భారత ఆర్మీ పాకిస్థాన్ లోని 9ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి 80మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిందని తెలిపారు. ఇది పహల్గాంలో అమరులైన టూరిస్టులపై జరిగిన దాడికి ప్రతీకార చర్య మాత్రమే కాదు, ఆ అమరులకు ఘనమైన నివాళిగా పేర్కొన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. దేశాధినేత ఎలా ఉండాలి అంటే మోడీ లాగా ఉండాలని చెప్పుకునే విధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోడీని చూసి భారతీయులంతా గర్వపడుతున్నట్లు వెల్లడించారు.

## ఆపరేషన్ సింధూర్కు మద్దతుగా

# భారీ కార్యక్రమం

**నర్సీపట్నం** నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆపరేషన్ సింధూర్కు మద్దతుగా భారీ కార్యక్రమం జరిగింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి భారత సైన్యానికి మద్దతుగా ప్రతిజ్ఞ చేసారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.అయన మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రజలు ఒకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. "భారతదేశం శాంతియుత దేశం, కానీ శత్రువుల దాడులకు తగిన బుద్ధి చెప్పగలదు" అనే స్పీకర్ వ్యాఖ్యనించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో సైన్యానికి దేశవ్యాప్తంగా మద్దతు ఉన్నదని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, యువత, మహిళలు, పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగ్రసంస్థల కోసమే టిఆర్ఎఫ్

- అందుకే.. ఆపరేషన్ సింధూర్.. త్రివిధ దళాల రియాక్షన్ ఇదే..
- భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ
- పార్లమెంట్‌పై దాడి నుంచి తాజాగా జరిగిన పహల్గామ్ దాడి వరకూ మొత్తం 350 మంది పౌరులు మృతి
- నేటి వరకు 600 మందికి పైగా సైనికులు మృతి
- ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి

**ఢిల్లీ:** పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌పై భారత త్రివిధ దళాల అధికారులు స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ గతంలో పార్లమెంట్‌పై దాడి నుంచి తాజాగా జరిగిన పహల్గామ్ దాడి వరకూ మొత్తం 350 మంది పౌరులు మృతి చెందారని చెప్పారు. అలాగే 600 మందికి పైగా సైనికులు మృతిచెందారన్నారు. ఇకపై ఇలాంటివి జరగకుండా ఉండేందుకే ఆపరేషన్ సింధూర్ చేపట్టినట్లు తెలిపారు. పహల్గామ్‌లో పౌరులను విచక్షణారహితంగా కాల్చి చంపారని, ఈ దాడిలో 25 మంది భారతీయ పౌరులు, ఒక నేపాలీ మృతిచెందారని చెప్పారు. పహల్గామ్ దాడి అత్యంత హేయమైనదని తెలిపారు. ముంబై దాడుల తర్వాత ఇదే పెద్ద దాడి అని, జమ్మూకశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవడమే ఉగ్రవాదుల పన్నాగమని చెప్పారు. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో ఐరాస విఫలమైందని రక్షణశాఖ అధికారులు పేర్కొన్నారు. టిఆర్ఎఫ్ అనేది లష్కరే తొయిబాకు ఒక ముసుగు వంటిదన్నవారు. ఉగ్రసంస్థల కోసమే టిఆర్ఎఫ్ పనిచేస్తోందన్నారు. నిఘా వ్యవస్థల ద్వారా ఉగ్రదాడులకు పాల్పడ్డవారిని గుర్తించామని చెప్పారు. అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని, ఉగ్రవాదానికి పాకిస్థాన్ స్వర్గధామంగా మారిందని దుయ్యబట్టారు. భారత్‌పై రానున్న రోజుల్లో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని.. నిఘా వర్గాలు హెచ్చరించాయన్నారు. ఉగ్రసంస్థల మౌలిక వసతులు ధ్వంసం చేసేందుకే సరిహద్దు దాటి భారత్ దాడి చేసిందని స్పష్టం చేశారు. పహల్గామ్ దాడి తర్వాత పాక్ ఎలాంటి దిద్దుబాటు చర్యలు చేపట్టలేదని తెలిపారు. పహల్గామ్ దాడిలో మరో కుట్ర కూడా ఉందని, కశ్మీర్‌తో పాటూ దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టాలని చూశారని తెలిపారు. కశ్మీర్‌ను గతేడాది 2.3కోట్ల మంది పర్యాటకులు సందర్శించారని రక్షణశాఖ అధికారులు తెలిపారు. జమ్మూకశ్మీర్ పర్యాటకంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందన్నారు. పహల్గామ్ దాడితో ఇదంతా దెబ్బతీయాలని చూశారని చెప్పారు. అందుకే ఉగ్రవాదులకు సరైనరీతిలో బుద్ధి చెప్పామని వివరించారు. పాక్‌లో ఉగ్రసంస్థలు ఉన్నాయని 2023లోనే ఐరాస దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూనే ఉందన్నారు. ఇక ముందు కూడా ఉగ్రచర్యలను భారత్ ఉపేక్షించదని, దాడులకు పాల్పడేవారిని కచ్చితంగా శిక్షిస్తామన్నారు. పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి చేసిందని, భారత్ చేసిన దాడి బాధ్యతాయుతమైనదంటూ భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న

# రెండు బోలేరో వాహనాలు పట్టివేత

**ములుగు** అక్రమంగా పశువులను కభేళాలలకు తరలిస్తున్న 2 బోలేరో వాహనాలను తాడ్వాయి పోలిసులు పట్టుకున్నారు. తాడ్వాయి ఏస్సై శ్రీ కాంత్ రెడ్డి కథనం మేరకు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలం నుండి కొంత మంది బోలేరో వాహనాలలో అక్రమంగా ఏలాంటి నిబంధనలు పాటించకుండా పశువులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు బుదవారం రోజున ఉదయం 4 గంటల సమయంలో తాడ్వాయి గ్రామ జాతీయ రహదారి పై వాహన తనిఖీలు నిర్వహించగా చర్ల ప్రాంతం నుండి అక్రమంగా పశువులను తరలిస్తున్న 2 బోలేరోలను పట్టుకుని పశువులను అక్రమంగా తరలిస్తున్న నలుగురి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఏస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.కాగా బోలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 15 పశు వులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించడం జరిగిందని ఏస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## అల్విన్ డివిజన్‌లో ఆపరేషన్

# సింధూర్ సంబరాలు

**కూకట్ పల్లి** ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా నేడు భారత వైమానిక దళం ఆపరేషన్ సింధూర్ పేరిట నిర్వహించిన దాడులకు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అల్విన్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పాకిస్తాన్ జెండాను రోడ్డుపై పడవేసి కాలుతో తొక్కుతూ పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గామ్ లో 10 రోజుల క్రితం అమాయక ప్రజలను టార్గెట్గా చేసుకొని దాడులు నిర్వహించిన ఉగ్రమూకలకు తగిన శాస్తి జరిగిందని అన్నారు. ఆపరేషన్ సింధు పేరిట ఆరు చోట్ల భారత సైన్యం జరిపిన దాడులకు తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని అన్నారు. భర్తలు కోల్పోయిన మహిళలకు న్యాయం చేయాలని ఉద్దేశంతోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించడం చనిపోయిన వారికి తగిన నివాళి అని వ్యాఖ్యానించారు. భారతదేశంలో మరోసారి ఉగ్రదాడి జరగాలంటే పాకిస్తాన్ కు భయం పుట్టేలా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా భారత ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న వాటికి సహకరిస్తామని అన్నారు.

# రైలులో గంజాయి స్వాధీనం

## - ఇద్దరు అరెస్టు

**సికింద్రాబాద్ :** గంజాయి అక్రమ రవాణా ముఠా గుట్టును రైల్వే పోలీసులు రట్టు చేసారు. కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఇద్దరు ముఠా సభ్యులను అరెస్ట్ వారి నుండి లక్షా 57వేల విలువైన 3కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు సికింద్రాబాద్ జీఆర్పీ డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు.

కాచిగూడ జీఆర్పీ ఇన్ స్పెక్టర్ ఆర్ ఎల్లప్ప ఆధ్వర్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆకస్మిక తనిఖీల్లో 1వ ప్లాట్ ఫారంపై ఒరిస్సాకు చెందిన భాగబన్ చంప్తి, సుమంత మహంతి అనే ఇద్దరు వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా విశాఖ పట్నం నుండి విశాఖపట్నం మహబూబ్ నగర్ ఎక్స్ ప్రెస్ రైల్ లో హైదరాబాద్ కు గంజాయిని తరలిస్తున్నట్లు తేలిందని చెప్పారు. ప్రధాన నిందితుడు ఒరిస్సాకే చెందిన భవన్ సుబుధి ఆదేశాలతో గంజాయిని హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు ఒక ట్రిప్ కు వారికి 5వేలు చొప్పున కమీషన్ అతడు ఇస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. విశాఖ పట్నంలో తమకు అప్పగించిన గంజాయిని హైదరాబాద్ లో తిరిగి అతడికి అప్పగించడం కోసమే రైల్వే స్టేషన్ లో వేచి ఉన్నట్లు వెల్లడించారు. వీరి నుండి 1.57లక్షల విలువైన గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు చెప్పిన డీఎస్పీ కేసు నమోదు చేసుకొని ప్రధాన నిందితుడి వేటలో పడినట్లు వివరించారు.

## మేడే స్ఫూర్తితో ఉపాధి హామీ పథకం

# రక్షణకై పోరాడుదాం

## -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి
## - బూడిద గణేష్

**మంథని** మేడే స్ఫూర్తితో ఉపాధి హామీ పథకం రక్షణకై పోరాడుదామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ పిలుపునిచ్చారు. మే డే వారోత్సవాలలో భాగంగా బుధవారం మంథని మండలంలోని రెడ్డి చెరువులో జరుగుచున్న ఉపాధి హామీ పని ప్రదేశం వద్ద ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా కార్మికుడు ఆకుల మల్లేష్ జెండాను ఆవిష్కరించారు.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఆనాడు అమెరికాలోని చికాగో నగరంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా 8 గంటల పని దినాల కోసం జరిగిన పోరాటంలో అమరుల రక్తతర్పణమే ఈ ఎర్రజెండా అని అన్నారు. మే డే స్ఫూర్తితో ఉపాధి హామీ పథకం రక్షణకై కూలీలంత ఐక్యమై ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు ఆర్ల సందీప్, సూరయ్యపల్లి కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తాడిచెట్టు పైనుండి పడి
# గీతా కార్మికుడికి గాయం

మంథని( ప్రశ్న న్యూస్) మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన వంగల శంకర్ తాడి చెట్టు మీద నుండి క్రిందపడి గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వృత్తిలో భాగంగా శంకర్ తాడిచెట్టు ఎక్కడ అనుకోకుండా కిందపడడంతో కాలు, చెయ్యి, తలకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు

## ఎమ్మెల్సీ కవితని కలిసిన
# మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షుడు



మంథని( ప్రశ్న న్యూస్) ఎమ్మెల్సీ కవితను మంథని డివిజన్ దళిత బంధు అధ్యక్షులు ఊట్ల శ్రీను, నియోజకవర్గ కోఆర్డినేటర్ గద్దల శంకర్ బుధవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. దళిత బంధు పైన పలు అంశాలు ఆమెకు వారు వివరించారు. త్వరలోనే దళిత బంధు పై రాష్ట్రవ్యాప్తంగా సమావేశం ఏర్పరచుకొని లబ్ధిదారులకు న్యాయం చేసేలా అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు.

# త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు.

**త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో**

**రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**



మంథని (ప్రశ్న న్యూస్)జిల్లాలో ఎక్కడా త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హర్ష వేసవి కాలంలో త్రాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మిషన్ భగీరథ సోర్స్ గా త్రాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. త్రాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు.వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ త్రాగు నీటి ఇబ్బందులు వచ్చినా ఎంపీడీవోలు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో 80 ఫీట్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపడతాం

**- రోడ్డు సర్వే పనుల పరిశీలన**

**- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడలో 80 ఫీట్ల మేర రోడ్డు విస్తరణ పనులు చేపడతామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.వేములవాడ పట్టణంలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ, భూసేకరణ విషయమై కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం వేములవాడ పట్టణంలో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేస్తుండగా పనులు పరిశీలించామని, గజానికి ధర ఎంతో ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేనందున గజానికి ధర ఎంతో ప్రకటించలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్డు డిజైన్, నిర్మాణ గడువు తదితర అంశాలపై ఎలాంటి ప్రకటన చేయబడలేదని వివిధ మీడియాల్లో వచ్చింది సరికాదని ప్రకటన లో జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పోలీసుల కృషితో వర్షానికి
# విరిగిన చెట్ల తొలగింపు



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షం, గాలివానల వల్ల బోయినిపల్లి %-% కొదురుపాక రహదారులపై కొన్ని చెట్లు విరిగిపడిన విషయం నేపథ్యంలో ఈ చెట్లను వెంటనే జెసిబి సహాయంతో తొలగించి, రహదారిని పూర్తిగా శుభ్రం చేసి ,వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బోయినిపల్లి ట్రైనీ ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకొని ప్రయాణీకుల రాకపోకలకు అంతరాయం లేకుండా చేసిన సందర్భంగా పలువురు ప్రజలు బోయినిపల్లి పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల సేవే లక్ష్యంగా సహకార సంఘాలు పని చేస్తాయి

**- 63,466.80 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసిన ఘనత వేములవాడ సొసైటీదే**

**- ప్యాక్స్ చైర్మన్ : ఏనుగు తిరుపతి రెడ్డి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తోందని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి తెలిపారు. బుధవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ మాట్లాడుతూ, "రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిష్కళంకంగా నిర్వహించాలి. కేంద్రాల్లో సమస్యలు ఉంటే సిబ్బందిని లేదా నేరుగా నన్ను సంప్రదించండి (మొబైల్: 9000277222)," అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలంలోని అచ్చన్నపల్లి, బొల్లారం, చెక్కపల్లి, హన్మాజీపేట, లింగంపల్లి, మల్లారం, నమిలిగుండుపల్లి, అలాగే అర్బన్ మండలంలో మారుపాక, వేములవాడ పట్టణం, శాత్రాజుపల్లి వార్డుల్లో ఏప్రిల్ 9న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు 63,466.80 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఘనత తమ సొసైటీ దేనన్నారు .ఇదిలా ఉండగా, ఇటీవల ఓ రైతు సోషల్ మీడియాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రంపై చేసిన ఆరోపణలపై స్పందించిన చైర్మన్, "కేంద్రాలు నెల రోజులు పూర్తికాకముందే అసత్య ఆరోపణలు చేయడం బాధాకరం. సహకార సంఘం పట్ల, సిబ్బంది పట్ల అవమానకరంగా మాట్లాడొద్దని, ప్రజాస్వామ్యంలో విమర్శలు ఉంటాయి, కానీ అవి వాస్తవాలపై ఆధారపడాలి," అని అన్నారు.

ఈ సమావేశంలో సీఈఓ లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోటరాజు, జేసింత, వెంకటేశం, అమృత, మల్లేశం, సంజీవ రెడ్డి, లచ్చిరెడ్డి, సురేందర్ రెడ్డి, భూలవ్వ, రాజయ్య గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ బోనాల వేడుకలో ప్రభుత్వ విప్ శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలం, రుద్రవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి జమదగ్ని మునిరాజుల బోనాల వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేణుకా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## వడదెబ్బపై అవగాహన... అభివృద్ధి పథకాలపై
# సారధి కళాకారుల కళా ప్రదర్శన



తంగళ్లపల్లి,(ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తంగళ్లపల్లి మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం వేసవి కాలం వడదెబ్బపై ఉపాధిహామీ కార్మికులకు,ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళా ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా సారథి కళాకారులు ప్రజలు వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఉదయం-సాయంత్రం మాత్రమే పని చేయాలని, ఎండలో బయటకు వెళ్తే తలపాగా,,టోపీ,గొడుగు వాడాలని, మంచినీరు తప్పకుండా తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బ తగిలినవారికి చల్లని నీరు తాగించి, తడిగుడ్డతో తుడిచి, నిమ్మరసం,ఉప్పు కలిపిన నీరు తాగించి, వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలన్న సూచనలు ఇచ్చారు. ప్రతి అరగంటకోసారి మంచినీరు తాగాలని ప్రజలకు వివరించారు.కళా ప్రదర్శనలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ు ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, గృహజ్యోతి, ఉచిత వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, భూ భారతి వంటి పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ గడ్డం శ్రీనివాస్, కళాకారులు శ్రీరాముల రామచంద్రం, ఎడ్మల శ్రీధర్ రెడ్డి, గుగ్గిల్ల పర్శరాములు, వంతడుపుల గణేష్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, ఉపాధిపని కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారతీయ ఆడపడుచుల నుదుటి తిలకం చెరిపిన పాకిస్తాన్.

**శ్రీకాళహస్తిలో పూజలు చేస్తున్న కోలా ఆనంద్**



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)ఆపరేషన్ సిందూర్ భారత సైనికులకు మద్దతుగా పూజలు చేసిన కోలా ఆనంద్ పెహల్ గామ్ ఉగ్రదాడిలో భారతీయ ఆడపడుచుల నుదుటి తిలకం చెరిపిన పాకిస్తాన్ ఉగ్రవాదులకు భారత దేశ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ సూచనలతో భారత సైన్యం మెరుపు దాడి చేసి ఉగ్రవాదుల అంతమే భారత లక్ష్యమని ఈ ఆపరేషన్ సిందూరలో భారత సైనికులు క్షేమంగా ఉండాలని మరింత శక్తి సామర్థ్యాలు పొందాలని నేడు శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న చక్రేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేయడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ మహా దేవుని యొక్క ఆశీస్సులు భారత సైనికులకు ఎల్లవేళలా ఉండాలని మరింత శక్తి సామర్థ్యాలు చేకూర్చాలని ప్రార్థించడం జరిగినది.ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని ఇలాంటి మిస్సైల్ దాడులు మరెన్నో జరిగి తీవ్రవాదులు ఎక్కడ దాగి ఉన్న వదిలిపెట్టేది లేదని ఈ విషయంలో ప్రధాని మంత్రివర్యులు నరేంద్ర మోడీ ఇప్పటికే చెప్పడం జరిగినది పేర్కొన్నాను.

# వేతనాలు లేక అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు

**- పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి**

**- ఏరియా ఆసుపత్రి ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర పిలుపు మేరకు బుధవారం వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉద్వేగంగా నిరసన వెల్లువెత్తింది. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ 2025 వేతనాలు ఇప్పటికీ విడుదల కాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమైంది. గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు తమ గోడును వినిపించారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది,సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీర్చిన నాగుల మంజుల-నాగరాజు ఆదర్శ దంపతులు

**- ప్రతీ అన్నం మెతుకుపై ఒక దాతృత్వ గాధ**

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన "మై వేములవాడ ట్రస్టు" ఆధ్వర్యంలో 1475వ రోజు అన్నదాన సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు."మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో గత 1475 రోజులుగా నిరంతరంగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం బుధవారం స్థానిక లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. బుధవారం అన్నదాతలుగా పెళ్లిరోజు సందర్భంగా నాగుల మంజుల-నాగరాజు దంపతులు దాతృత్వాన్ని చాటారు. అలాగే శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు-స్నేహలత, ప్రతాప్ సంపత్-స్వప్న, నగుబోతు రవీందర్-జ్యోతి, గణాచారి




మఠం శైలజ-సాంబశివు, దేవరాజు ఉమ-బాలచందర్ రాజు దంపతులు తమ సహాయాన్ని అందించారు.అలాగే రామడుగు శ్రీలత కుటుంబ సభ్యులు ప్రజ్ఞ-శరత్ చంద్ర, శిరీష-సాయిచంద్ర, శర్వాణి-రవిచంద్ర దంపతులతో పాటు హైదరాబాద్‌కు చెందిన చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ కూడా కార్యక్రమంలో భాగమయ్యారు.ఈ సేవాకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, పాత సంతోష్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్ పాల్గొన్నారు. "అన్నదానానికి దాతలు కావాలి. సహాయం చేయదలచిన వారు ట్రస్టు సభ్యులను సంప్రదించండి" అని నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసి పూలమొక్క అందించిన ఏజీపీ ప్రశాంత్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన పి. నీరజను బుధవారం వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) బొడ్డు ప్రశాంత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



### సాయిపల్లవి భారీ రెమ్యునరేషన్‌పై

# బాలీవుడ్‌లో తీవ్ర చర్చ

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న భారీ ప్రాజెక్టుల్లో 'రామాయణ' ఒకటి. ప్రముఖ దర్శకుడు నితేశ్ తివారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి నటిస్తున్నారు. అయితే, ఈ సినిమాకు సంబంధించి సాయి పల్లవి పారితోషికంపై ప్రస్తుతం ఓ ఆసక్తికరమైన వార్త బీ–టౌన్‌లో చక్కర్లు కొడుతూ, తీవ్ర చర్చకు దారితీసింది. ఈ 'రామాయణ' కోసం సాయి పల్లవి ఏకంగా రూ. 13 కోట్ల పారితోషికం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే, భారతీయ చిత్ర పరిశ్రమలో ఒక నాయిక ఇంత భారీ మొత్తంలో రెమ్యూనరేషన్ అందుకోవడం ఇదే ప్రథమం అవుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో రావణాసురుడి పాత్రలో శాండల్‌వుడ్ స్టార్ యష్ కనిపించనుండగా, సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా వంటి వారు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారని సమాచారం. సీత పాత్రకు దక్షిణాది నటి సాయి పల్లవిని ఎంపిక చేయడంపై కొందరు బాలీవుడ్ నటీమణులు అసంతృప్తి వ్యక్తం చేశారని, "బాలీవుడ్‌లో నటీమణులే కరవ–య్యారా? పొరుగు రాష్ట్ర నటిని ఎందుకు తీసుకోవాలి?" అని మండిపడ్డారని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. ఈ భారీ పారితోషికం వార్త బయటకు రావడంతో, సాయి పల్లవిపై నెట్టింట కొందరు ప్రతికూలంగా స్పందిస్తున్నారు. ముఖ్యంగా బాలీవుడ్ పరిశ్రమకు చెందిన కొందరు, "సాయి పల్లవికి అంత మొత్తం ఇవ్వాల్సిన అవసరం ఉందా? ఆమెకు అంత సీన్ ఉందా" అంటూ ఘాటుగా విమర్శిస్తున్నట్లు సమాచారం.

ఇంత పెద్ద మొత్తంలో పారితోషికం అందుకోవడానికి ఆమె అర్హురాలేనా అనే కోణంలో చర్చలు జరుగుతున్నాయి. అయితే, సాయి పల్లవి నిజంగానే రూ.13 కోట్లు డిమాండ్ చేశారా? లేదా ఇవి కేవలం వదంతులేనా? అనే విషయంపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో తెలియాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

### దేశం పిలిచినప్పుడు..

# భారతసైన్యం వస్తుంది : మమ్ముట్టి

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాకిస్థాన్ దాదాపు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయగా.. ఇందులో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అయితే భారత సైన్యం చేసిన ఆపరేషన్‌పై ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ నటుడు మమ్ముట్టి కూడా ఈ ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించాడు. నిజమైన హీరోలకు వందనం! దేశం పిలిచినప్పుడు భారతసైన్యం వస్తుందని ఆపరేషన్ సింధూర్ మరోసారి రుజువు చేసింది. ప్రాణాలను కాపాడినందుకు, ఆశను నిలిపినందుకు మీకు ధన్యవాదాలు. మీరు దేశాన్ని గర్వపడేలా చేశారు. జై హింద్! అంటూ మమ్ముట్టి రాసుకొచ్చాడు.



### ఓటీటీలోకి

# నితిన్ రాబిన్‌హుడ్..



టాలీవుడ్ యువ నటుడు నితిన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం రాబిన్‌హుడ్ . ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహించగా భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వచ్చింది. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిశ్రమ స్పందనలను తెచ్చుకుంది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'జీ 5' 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాను ఎలా అయితే అటు ఛానల్‌లో, ఇటు ఓటీటీలో విడుదల చేసిందో అచ్చం అలానే రాబిన్ హుడ్‌ని కూడా తీసుకురాబోతుంది. రాబిన్‌హుడ్ టీవీ ప్రీమియర్ మే 10న సాయంత్రం 6 గంటలకు ప్రారంభంకాబోతుండగా.. అదేరోజు లేదా.. తర్వాతి రోజు ఓటీటీలోకి విడుదల చేయబోతుంది చిత్రయూనిట్. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అనాధ అయిన రామ్(నితిన్)ని ఓ పెద్దాయన(లాల్) ఓ అనాథ శరణాలయంలో వదిలిపెట్టి వెళ్తాడు. ఆ శరణాలయంలోనే పెరుగుతుంటాడు రామ్. అయితే.. ప్రభుత్వం నుంచి కానీ.. సంపన్నుల నుంచి కానీ ఆ అనాధాశ్రమానికి ఎలాంటి సహకారం రాదు. పేరు ప్రఖ్యాతులు పెంచుకునేందుకు, పబ్లిసిటీ కోసం ఆ శరణాలయాన్నీ.. అందులోని అనాధల్ని అందరూ ఉపయోగించుకునేవారే తప్ప, ఆ అనాథలకు పట్టెడు అన్నం పెట్టే నాథుడే ఉండడు. దాంతో ఆ శరణాలయాన్ని నడపడమే కష్టమై ఇబ్బందులు పడుతుంటాడు వార్డెన్(శుభలేఖ సుధాకర్). ఆ పరిస్థితులన్నీ గమనించిన రామ్.. సాటి అనాధలకు అండగా నిలవాలనుకుంటాడు. దేవుడు అందర్నీ ఒకేలా పుట్టించాడు.. కానీ ఉన్నవారూ, లేనివారు అనే తారతమ్యాలు మాత్రం మనిషే సృష్టించాడు. ఈ అంతరాలు చెరిగిపోవాలి. అందరూ సమానం కావాలి.. అనే దృక్పథంతో 'రాబిన్‌హుడ్'గా మారతాడు రామ్. ఎవరికీ తెలీకుండా ఉన్నవాళ్లను కొల్లగొట్టి లేనివాళ్లకు పెట్టడం మొదలుపెడతాడు. తన శరణాలయంతోపాటు కనిపించే ప్రతి పేదవాడికీ అండగా నిలుస్తాడు. అలాగే పెరిగిపెద్దవుతాడు. తన శరణాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాడు. అయితే.. సిటీలో జరుగుతున్న దొంగతనాలకు కారణం రాబిన్‌హుడ్ అని పోలీసులకు తెలుస్తుంది. అయితే.. ఆ రాబిన్‌హుడ్ ఎలా ఉంటాడో ఎవరికీ తెలీదు. అతడ్ని పట్టుకోడానికి ఓ స్పెషల్ డ్యూటీగా వైల్డ్‌డాగ్ అని పిలవబడే ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌ని నియమిస్తుంది ప్రభుత్వం. మరి రాబిన్‌హుడ్‌ని ఆ ఆఫీసర్ పట్టుకున్నాడా? అసలు రామ్‌ని శరణాలయంలో వదిలిపెట్టిన ఆ పెద్దాయన ఎవరు? సమాజంలో అంతరాలు తొలగిపోవాలి.. అందరూ సమానంగా బ్రతకాలి అనే సిద్ధాంతం అతని మనసులో నాటుకుపోవడానికి కారణం ఎవరు? కథాక్రమంలో రాబిన్‌హుడ్ చేసిన సాహసాలేంటి? ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# భవిష్యత్తులో 'ఉగ్రవాదం'

### అనే పేరు వినపడకుడదు : విజయ్ దేవరకొండ




జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాకిస్థాన్ దాదాపు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయగా.. ఇందులో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అయితే భారత సైన్యం చేసిన ఆపరేషన్‌పై ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా నటుడు విజయ్ దేవరకొండ కూడా భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్ పెట్టాడు.ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో దేశంలోని మన సైనికులు, మహిళలు, అమాయక ప్రజలందరి భద్రత కోసం ప్రార్థిస్తున్నాను. భవిష్యత్తులో 'ఉగ్రవాదం', 'దాడులు' అనే పదాలు వినిపించని ఒక కొత్త శకం కోసం మనమందరం ఎదురుచూస్తున్నాం. ప్రతి ఒక్కరూ తమ జీవితాలను స్వేచ్ఛగా గడపాలని ఆశిస్తున్నాను. అందరూ శాంతియుతంగా, సుసంపన్నంగా మరియు ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాము. జై హింద్ ఎఆపరేషన్ సిందూర్ అంటూ విజయ్ దేవరకొండ రాసుకొచ్చాడు.

# మెట్ గాలాలో షారుఖ్ మెరుపులు..
# స్పెషల్ ట్రిబ్యూట్ ఇచ్చిన అమూల్



బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ ఇటీవల మెట్ గాలా వేడుకలో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు హాజరైన తొలి భారతీయుడిగా షారుఖ్ రికార్డు సృష్టించాడు. అయితే షారుఖ్ మెట్ గాలాలో చేసిన సందడిపై ప్రముఖ డెయిరీ బ్రాండ్ అమూల్ తనదైన శైలిలో స్పెషల్ ట్రిబ్యూట్ ఇచ్చింది. షారుఖ్‌ను ఇండియాస్ బిగ్గెస్ట్ గాలాకాం అంటూ ప్రశంసిస్తూ ఒక ప్రత్యేక కార్టూన్‌ను రూపొందించింది. అమూల్ రూపొందించిన ఈ కార్టూన్‌లో షారుఖ్ ఖాన్ మెట్ గాలా వేదికపై ఆకర్షణీయంగా నిలబడి ఉండగా, అమూల్ గర్ల్ ఆయనకు వెన్నతో తయారు చేసిన టోపీని అందిస్తున్నట్లుగా చిత్రీకరించారు. ఈ కార్టూన్‌ను అమూల్ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకుంది. ప్రస్తుత ట్రెండ్‌లో ఉన్న విషయాలతో పాటు ప్రముఖ వ్యక్తులపై అమూల్ ఎప్పటికప్పుడు తమదైన చమత్కారంతో కూడిన కార్టూన్‌లను రూపొందిస్తుంటుంది. ఈసారి మెట్ గాలాలో షారుఖ్ ఖాన్ ప్రత్యేకంగా నిలవడంతో, అమూల్ ఆయనను తమ క్రియేటివ్ ప్రమోషన్‌లో భాగం చేసింది. షారుఖ్ ఖాన్ అభిమానులు ఈ కార్టూన్‌ను విశేషంగా ఆదరిస్తున్నారు. తమ అభిమాన నటుడిని అమూల్ గౌరవించిన తీరు వారికి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది.

ఈ కార్టూన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, మెట్ గాలా అనేది ప్రతి సంవత్సరం న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్‌లో జరిగే ఒక ప్రతిష్టాత్మక ఫ్యాషన్ వేడుక. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు, ఫ్యాషన్ డిజైనర్లు ఈ వేడుకకు హాజరవుతారు. ఈ ఏడాది జరిగిన మెట్ గాలాలో షారుఖ్ ఖాన్ తన ప్రత్యేక శైలితో అందరి దృష్టిని ఆకర్షించారు.

### సిందూర్ కేవలం

# సంప్రదాయం కాదు..

### - అది మా తిరుగులేని సంకల్పానికి ప్రతీక : మోహన్ లాల్



జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చర్యకు సంబంధించి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి 1.44 గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. పాకిస్థాన్ దాదాపు 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయగా.. ఇందులో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. అయితే భారత సైన్యం చేసిన ఆపరేషన్‌పై ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. మేమంతా మీ వెంటే ఉంటామంటూ భారత సైన్యానికి మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా మలయాళ నటుడు మోహన్ లాల్ కూడా ఎక్స్ వేదికగా సిందూరం కేవలం సంప్రదాయం కాదు.. అది మా తిరుగులేని సంకల్పానికి ప్రతీక అంటూ భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. మేము సిందూరాన్ని కేవలం ఒక సంప్రదాయంగా మాత్రమే ధరించలేదు, అది మా తిరుగులేని సంకల్పానికి ప్రతీక. మమ్మల్ని సవాలు చేయండి, మేము మరింత ధైర్యంగా, మరింత శక్తివంతంగా తిరిగి ఎదుగుతాము.

'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొన్న భారత సైన్యం, నావికా దళం, వైమానిక దళం, సరిహద్దు భద్రతా దళంలోని ప్రతి ధైర్యవంతుడికి మా వందనాలు. మీ ధైర్యం మాకు గర్వకారణం. జై హింద్! ఎఆపరేషన్ సింధూర్ అంటూ మోహన్ లాల్ రాసుకొచ్చాడు.

## ఉగ్రవాద స్థావరంల పై

# ఆపరేషన్ సింధూర్ సక్సెస్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మూకుమ్మడి దాడులను పాకిస్తాన్ అడ్డుకోలేని, ఊహించని కోలుకోలేని దెబ్బ కొట్టడంలో భారతదేశం మరోసారి సఫలీకృతమైంది. పాకిస్తాన్ భారత్ పై నేరుగా యుద్ధంతో సహా ఏ విధమైన ప్రతీకార చర్యలను చేపట్టిన భారత ప్రభుత్వం ప్రజలు కులాలను మతాలను ప్రాంతాలను రాజకీయ పార్టీల జెండాలను ఎజెండాలను సిద్ధాంతాలను పక్కకు పెట్టి సమిష్టిగా ఎదుర్కొంటుంది. ఏ త్యాగానికైనా దేశ ప్రజలు సిద్ధంగా ఉంటారు. పాకిస్తాన్ మన దేశంపై 77 సంవత్సరాలుగా నేరుగా మూడుసార్లు యుద్ధంతో , దేశంలో అంతర్గతంగా ఉగ్రవాదం మతం పేరు మీద అరాచకాలు బాంబు పేలుళ్లు ఉగ్రవాదుల దాడులతో అభం శుభం తెలియని అమాయక ప్రజలు, సైన్యం పోలీసు భద్రతా సిబ్బంది చాలామంది ప్రాణాలు, ఆస్తి నష్టం అంగవైకల్యం అశాంతికి గురైన భారతదేశం. ఇప్పుడు భారత్ తప్పని పరిస్థితిలో చేపట్టే యుద్ధం అంతిమ యుద్ధం మళ్ళీ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని భారత్ లో అంతర్గత అశాంతిని నెలకొల్పకుండా బొందపెట్టి చర్మ గీతం పాడమే భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ విధానం కార్యచరణ ఉంటుంది.

## బోయిన్‌పల్లి మండల కేంద్రంలో సైబర్ క్రైమ్, 100 డయల్ పై అవగాహన కార్యక్రమం

**- బోయినిపలి ట్రైనీ ఎస్సై :అనిల్ కుమార్**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండల కేంద్రంలో సైబర్ క్రైమ్ నివారణ,అత్యవసర సేవల కోసం ఉపయోగించగలిగే 100 డయల్ సేవలపై అవగాహన కార్యక్రమాన్ని బోయినిపల్లి ట్రైనీ ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఆన్లైన్ మోసాలు,ఫేక్ లింకులు,ఫోన్ కాల్ మోసాలు,అలాగే ఇటీవలి కాలంలో విస్తరిస్తున్న బెట్టింగ్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పౌరులు సైబర్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరమైన సమాచారాన్ని అధికారులు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబరుకు డయల్ చేయడం ద్వారా పోలీసు సహాయం ఎలా పొందవచ్చనే అవగాహన కల్పించారు.

## ఆపరేషన్ సిందూర్ విజయానికి భారత సాయుధ దళాలకు అభినందనలు

**- పాక నవీన్ బాబు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ )పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అత్యంత విజయవంతంగా పూర్తయినందుకు గర్విస్తున్నాము అని ఇన్స్పైరింగ్ యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు పాక నవీన్ బాబు తెలియజేస్తారు. పాకిస్థాన్ మరియు పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాల పై ఖచ్చితమైన లక్ష్యంతో, సంయమనంతో మరియు అత్యంత నైపుణ్యంతో ఈ దాడులు నిర్వహించిన భారత సైన్యం, వైమానిక దళం మరియు నావికాదళానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులను దారుణంగా కాల్చి చంపిన ఘటన దేశాన్ని కలచివేసింది. ఈ దాడికి కారణమైన ఉగ్రవాదులకు తగిన శిక్ష విధించాలని యావత్ భారతదేశం కోరుకుంది. ఈ నేపథ్యంలో, ఆపరేషన్ సిందూర్ ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, ఉగ్రవాదానికి గట్టి సమాధానం ఇచ్చిన భారత సైనికులు దేశ భద్రత పట్ల తమ అచంచల నిబద్ధతను చాటారు.సిందూర్ అనే పేరు హిందూ సంస్కృతిలో పవిత్రత మరియు ధైర్యానికి చిహ్నంగా నిలుస్తుంది. పహల్గాం దాడిలో తమ ప్రియమైనవారిని కోల్పోయిన మహిళల బాధను ప్రతిబింబిస్తూ, ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం న్యాయాన్ని నిలబెట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ ఆపరేషన్‌ను రాత్రిపూట నిశ్శబ్దంగా, సమర్థవంతంగా నిర్వహించిన సైనికాధికారులు మరియు జవాన్లకు దేశం ఋణపడి ఉంటుంది,ఈ సందర్భంగా మేము భారత సాయుధ దళాలకు మా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఉగ్రవాదం పై శాంతి మరియు న్యాయం కోసం దేశం చేస్తున్న పోరాటంలో వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాము. ఈ ఆపరేషన్ దేశవ్యాప్తంగా ప్రజల్లో గర్వం మరియు ధైర్యాన్ని నింపింది. జై హింద్! జై భారత్!

## దెబ్బకి దెబ్బ తీసిన భారత సైనికులకు సెల్యూట్ : ఆళ్ళ మురళి



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) బుధవారం భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపి వారికి ఘనంగా సెల్యూట్ తెలిపారు. మన దేశ ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదన్న విషయాన్ని ఈ ఆపరేషన్ ద్వారా దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. ఏనాడు అనవసరంగా భారతదేశం వేరే దేశాలపైకి దాడి చేయలేదని అదే సమయంలో మన దేశంలో అమాయకుల పట్ల ముష్కరులు చేసే దాడులకు ధీటైన సమాధానం ఇవ్వడంలో వెనుకడుగు వేయదన్నారు. భారతదేశం మౌనంగా ఉందంటే అది బలహీనత కాదని మన సహనమన్నారు. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారతదేశ ఆర్మీ చేతిలో పాకిస్తాన్ బలి అవ్వక తప్పదన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇది గట్టి హెచ్చరిక అన్నారు.

## ఆపరేషన్ సింధూర్ స్వాగతిస్తున్నాం

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం

**- అక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకుందాం**

**- భవిష్యత్తులో పాకిస్తాన్ మన జోలికి రాకుండా బుద్ధి చెప్పాలి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని అణచి వేయడానికి స్వాగతిస్తున్నామన్నారు. అలాగే ఉగ్రవాదానికి మతం లేదు,కులం లేదు, దేశం లేదని పేర్కొన్నారు.పాకిస్తాన్ ఉగ్రవాదులే అక్కడి ప్రధాన మంత్రులైన బుట్టోను, ముజాఫర్ రెహమాన్ ను హత్య చేశారన్నారు.పాకిస్తాన్ దేశం ఉగ్రవాదుల చేతుల్లోనే ఉంటుందని, వారి కనుసన్నల్లో పరిపాలన జరుగుతుంది అన్నారు.అదిగాక కచ్చితంగా చెడును నియంత్రించాల్సిందే, న్యాయాన్ని బతికించుకోవాల్సిందేన్నరు.అక్కడి ప్రభుత్వం ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తూ పెట్టి పోషిస్తున్నారు.పాక్ క్రమిత కాశ్మీర్ ఉగ్రవాదులకు అడ్డాగా మారింది.మన దేశం ఆపరేషన్ సిందూరు పేరుతో తీసుకున్న నిర్ణయం విజయవంతం కావాలని, మరిన్ని అటాక్స్ తో మెరుపు దాడులు నిర్వహించాలని కోరుకుంటున్నాం.భారత ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలిని సూచించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా కంట్రోల్ చేయాలి.కాశ్మీర్ సమస్యను పూర్తిగా పరిష్కరించాలి.ఆ సమస్యను పరిష్కరించకపోవడం వలన అమాయకులు బలవుతున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు.సమస్యకు పరిష్కారం ఎలానో ప్రభుత్వం త్వరగా ఆలోచించాలి.ఈ సమస్య పరిష్కారం కోసం అన్ని పార్టీల సలహాలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశం సహనానికి మారుపేరు.శాశ్వతంగా ఉగ్రవాదం నుంచి విముక్తి జరగాలి,లేకపోతే మరిన్ని ఉగ్రవాదుల ముసుగులో దాడులు జరుగుతాయి. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి.అలాగే మావోయిస్టులు చర్చలకు వస్తామంటే చర్చలకు ఒప్పుకునేది లేదని కేంద్ర మంత్రులు అంటున్నారు. మంత్రులు స్థాయి లేకుండా మాట్లాడుతున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. మావోయిస్టులు తప్పు చేస్తే తప్పకుండా ఖండిస్తాం. వాళ్లు కూడా మనసులే కదా అంటూ పాలకులను నిలదీశారు.ఈరోజు కూడా కర్రేగుట్టలో 22 మందినీ ఎన్కౌంటర్ చేశారు. ఎంతమందిని చంపితే మీ రక్త దాహం తీరుతుందని నిలదీశారు.ఈ ఘటనల వల్ల వాళ్లకు సంతోషంగా ఉంటుందే తప్ప మరేమీ లేదన్నారు. ఆపరేషన్ కగార్ ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం.మీరు మంత్రులుగా శాశ్వతంగా ఉండరు.ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించాం.ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఆర్టీసీలో యూనియన్లను నడిపే హక్కును ప్రభుత్వం కల్పించాలి.గత ప్రభుత్వం లానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుంది.యూనియన్ నడిపే హక్కు బ్రిటిష్ కాలం నుంచే ఉందని గుర్తు చేశారు.యూనియన్లను నడపకుండా యూనియన్ లను రద్దు చేసింది కేసీఆర్ ప్రభుత్వం.యూనియన్లను పునర్ధన చేయాలని ప్రభుత్వానికి కోరాము.కొన్ని సమస్యలపై ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాం.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీని వేయడం జరిగింది ఆయని సందర్భంగా వెల్లడించారు.సిఎం రేవంత్ రెడ్డి ఆవేదనతో ఆవేశంతోను, ఆందోళనతోను ఓ ప్రకటన చేశారు.ఈ సమస్యకు కారణమైన వాళ్ళు ఎవరో ప్రజలకు అర్థమయ్యే విధంగా రేవంత్ రెడ్డి చెప్పాలి.మీరు అధికారంలోకి వచ్చే నాటికే 60 నుంచి 70 వేల కోట్లు బకాయిలు ఉన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకటో తారీకు ఉద్యోగాలకు జీతాలు ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తు చేశారు.మీరు అధికారంలో వచ్చే నాటికే మున్సిపల్ పంచాయతీ కార్మికులకు ఐదు నుంచి ఆరు నెలలు జీతాలు ఇవ్వలేదు గత ప్రభుత్వం లాగానే.అదిగాక గత బిఆర్ఎస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలను అమలు చేయలేదు,ఆవిషయాలన్నిటినీ ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలి.టిఆర్ఎస్ చేసిన తప్పులను దాచుకొని ఈ ప్రభుత్వం పై విమర్శలు చేస్తుంది.ఈ విమర్శల నుంచి ఎలా బయటపడాలో సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి.రెండు ప్రభుత్వాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొంత బెటర్ గా ఉందన్నారు కూనం.ప్రస్తుతం ఉన్న సమస్యలన్నిటికీ కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వమే, ఆర్టీసీలో యూనియన్లను రద్దు చేసింది,ధర్నా చౌక్లు రద్దు చేసింది,టిఏలు డిఏలు ఇవ్వకుండా ఇబ్బంది చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది మీరు కాదా.గతంలో కాంగ్రెస్,టిడిపి,సిపిఐ ఎమ్మెల్యేలను చేర్చుకున్నది మీరు కాదాన్న విషయాన్ని నిలదీశారు.టిఆర్ఎస్ పార్టీకి నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదు.ఫిరాయింపుల చట్టాన్ని పూర్తిగా మార్చాలి.ప్రస్తుతం ఈ రాష్ట్రంలో ఉన్న సమస్యలకు మూల కారణం టిఆర్ఎస్సే.పార్టీ మారిన వాళ్ళ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఫిరాయింపుల పునరావృతం కాకుండా చట్టం తీసుకురావాలని ఆయన కోరారు.ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలన్నిటినీ అమలు చేయాలి.అమలు చేసే హామీలను వెంటనే అమలు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ఒక కమిటీని వేయాలన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒక కమిటీని వేయాలి.రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులతో ఆర్థికవేత్తలతో చర్చించి ఒక కమిటీని వేస్తే బాగుంటుందనిఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించింది సంతోషమే కానీ వాటిలో ముఖ్యంగా సన్న బియ్యం, రైతులకు బోనస్సు మంచిగా ఉన్నాయని కితాబు ఇచ్చారు.ప్రభుత్వం తీసుకునే ఏ పథకం అయిన లోతుగా వెళ్లి విశ్లేషణ చేయాలని సూచించారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలన్నారు.

## వేములవాడ నియోజకవర్గంలోని

# పలు వేడుకల్లో పాల్గొన్న చల్మెడ

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ, చందుర్తి, మేడిపల్లి, భీమారం మండలాల్లో బుధవారం జరిగిన పలు వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరయ్యారు. వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో శ్రీ రేణుకామాత జాతర, చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామంలో బీరప్ప వేడుకలకు,మేడిపల్లి,భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.





# టేకులపల్లి మండలంలో 90 ఎకరాలకు ఎల్టీఆర్ కేసు

### గిరిజనేతరులతో రాజీ కోసం రంగంలోకి దిగిన గిరిజన ప్రజా ప్రతినిధులు?

### ఎల్టీఆర్ కేసు రాజీ పడాలి లేదంటే మీ అంతు చూస్తామంటు బెదిరింపులు




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) టేకులపల్లి మండలంలోని కొప్పురాయి రెవెన్యూ గ్రామం ఒక మారుమూల ఏజెన్సీ ప్రాంతం. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అనేక ఏజెన్సీ గ్రామాలలాగే కొప్పురాయి ప్రాంతం కూడా నేతల దయా దాక్షిణ్యాల కోసం ఎదురు చూస్తున్నది. ఎన్నికలప్పుడు తప్ప అధికారులు, నాయకులు దృష్టి పెట్టని ఆదివాసి ప్రాంతాల్లో ఒకటి. ఈ ప్రాంతంలోకి ఎనబయ్యో దశకంలో ఆంధ్రకు చెందిన గుంటూరు ప్రాంతం నుండి అగ్ర వర్ణానికి చెందిన వారు వలస వచ్చారు. అమాయక ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వందల ఎకరాల రెవెన్యూ భూములను వారి కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అడిగేవారు లేకపోవడంతో మరొ అగ్ర వర్ణానికి చెందిన కుటుంబాలను కూడా కొప్పురాయి ఏజెన్సీ ప్రాంతానికి ఆహ్వానించి ఇప్పటి వరకూ సుమారు నాలుగు వందల ఎకరాల వ్యవసాయ భూములను గిరిజన చట్టాలను ఉల్లంఘించి తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. తరతరాలుగా ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన ఆదివాసీలకు పట్టుమని ఐదెకరాలకు కూడా పట్టాలు లేకుండా జీవిస్తుండగా ఎనభయ్యో దశకంలో వలస వచ్చిన రెండు అగ్రవర్ణ కుటుంబాలకు వారితో పాటు వచ్చిన వారి బంధువర్గాలకు ఒక్కొక్కళ్ళకు ఇరవై ఎకరాలకు పట్టాలు కలిగి ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. రెవెన్యూ అధికారుల సహాయంతో ఆదివాసీ చట్టాలకు తూట్లు పొడిచి పట్టాలు పొందడమే కాకుండా అక్కడే పుట్టిపెరిగిన గిరిజనులు అడవికి వెళ్లే దారులను సైతం మూసి ఆదివాసీలపై దౌర్జన్యానికి దిగుతున్నారు. మామిడి, జామాయిల్ సాగు చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. వారి స్వాధీనంలో ఉన్న భూములలో నుండి ఆదివాసీలు నడవడానికి కూడా అనుమతించని అరాచక భూస్వామ్య వ్యవస్థ కొప్పురాయి రెవెన్యూ ప్రాంతంలో వెళ్ళూనుకుంది. గిరిజనులకు చెందవలసిన వందల ఎకరాలను ఆక్రమించుకుంటూ వారిపైనే దౌర్జన్యాలకు దిగుతున్న అగ్ర వర్ణ గిరిజనేతరులపై ఆదివాసులు కన్నెర్ర చేశారు. కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎల్టీఆర్ కేసు నమోదు చేయాలని పదకొండు కుటుంబాలపై ఫిర్యాదు చేయడంతో అందరికీ నోటీసులు వచ్చాయి. దీంతో బెంబేలెత్తిన గిరిజనేతరులు రాజీ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ అన్యాయపు రాజీ ప్రయత్నంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, ఆదివాసి కుల పెద్దలే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

**- రాజీ పడాలని ఒత్తిడి చేస్తున్నారు: ఎల్టీఆర్ ఫిర్యాదు దారులు**

ఈ కేసును వాపస్ తీసుకోకపోతే గ్రామంలో కొంతమంది అధికార పార్టీకి చెందిన మా గిరిజనులను మా పైకి ఉసుకూలిపి మమ్మలను గ్రామ బహిష్కరణ చేస్తామని అంటున్నారని కన్నీరు మున్నీరు అయ్యారు. భారత రాజ్యాంగంలో గిరిజనలకు కల్పించిన హక్కులు, చట్టాలను రక్షించాల్సిన అధికార పార్టీ నాయకులే ఈ గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ ఎల్టీఆర్ కేసు పెట్టిన గిరిజనులను భయపెడుతూ వందలాది ఎకరాలు ఆక్రమించుకున్న గిరిజనేతరులకు గిరిజననాయకులే వత్తాసు పలకటం తగదన్నారు. ఇది జాతి ద్రోహం అని, తల్లీ పాలు తాగి రొమ్ము గుద్దడం అంటే ఇదే అన్నారు. గిరిజన చట్టాలపై పోరాటం చేస్తున్న మాకు వీరి వల్ల ప్రాణహాని ఉందని తెలిసి కూడా పోరాడుతున్నామని ఇది కేవలం భూపోరాటమే కాదని గిరిజనుల ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని ఇందులో తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గిరిజన సంఘాలు, మేధావులు మీడియా గిరిజనులకు అండగా ఉండాలని కోరారు.

# లంచాలు తిన్నారు మౌనంగా ఉన్నారు

## - ఫిర్యాదు చేసిన చర్యలు ఉండవా.? సుధాకర్

- సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను పట్టించుకోని డిసి
- చైన్ మెన్ ల కనుసైగల్లోనే జోరుగా అక్రమ నిర్మాణాలు
- కోర్టు స్టే పేరుతో కాలక్షేపం చేస్తున్న ఏసీపీ, డిసి
- లంచాలు అంటేనే టౌన్ ప్లానింగ్ విభాగంగా మార్చిన అవినీతి అధికారులు
- జోనల్ కమిషనర్ నిర్లక్ష్యంతోనే సికింద్రాబాద్ జోన్ అస్తవ్యస్తం




ప్రజాప్రశ్న
పైన కూల్చారు కింద వదిలేశారు


ప్రజాప్రశ్న
అధికారుల బాధ్యతారాహిత్యానికి ఇదే నిదర్శనం
సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం

తార్నాక (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి లో టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని సుధాకర్ ఆరోపించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఆరు జోన్లలో జోనల్ కమిషనర్ల సహకారంతోనే అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని జోనల్ కమిషనర్లు లంచాలకు ఆశపడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఫిర్యాదులు ఇచ్చిన స్పందించడం లేదంటే ఎంత తీవ్రస్థాయిలో జోనల్ కమిషనర్ల పరిధిలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు. అవినీతి అంటేనే మున్సిపల్ శాఖ అన్నట్లుగా గత కెసిఆర్ ప్రభుత్వం మార్చేశారని ప్రస్తుతం అదే పద్ధతి కొనసాగుతుందన్నారు. ఇక సికింద్రాబాద్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయడంలో ఉన్నత అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఫిర్యాదులు ఇచ్చి ప్రజలు అలసిపోతున్నారు తప్ప అధికారులలో కొంచెం చలనం కూడా లేదన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లు పూర్తిగా బాధ్యత రాహిత్యంతో విధులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు చేసిన వాటిని కూడా పట్టించుకోవడం లేదంటే ఇక అధికారులు ఏం విధులు నిర్వహిస్తున్నారో వాళ్ళకే తెలియాలన్నారు. కేవలం అనుమతులు ఇచ్చి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడమే టౌన్ ప్లానింగ్ అధికారుల డ్యూటీ గా మారిపోయిందని సుధాకర్ మండిపడ్డారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఇన్చార్జి ఏసిపి కి డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు కు జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు ఫిర్యాదు చేసిన అసలు పట్టించుకోకపోవడం వెనక లంచాలే కారణమా.? అని ఆయన ప్రశ్నించారు. జిహెచ్ఎంసి నియమ నిబంధనలను అడ్డం పెట్టుకుని చైన్ మెన్ నుండి జోనల్ కమిషనర్ వరకు లంచాలు తీసుకుంటున్నారని అందుకోసమే అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. సాక్షాత్ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న తార్నాక డివిజన్లోని రహదారిపై రెండు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలతో పాటు అక్రమ అంతస్తులు నిర్మిస్తున్న గత ఆరు నెలల నుండి ఫిర్యాదులు చేస్తే సికింద్రాబాద్ సర్కిల్ ఇన్చార్జి ఏసిపి బాల శ్రీనివాస్ సిబ్బంది అసలు పట్టించుకోవడంలేదని కోర్టు స్టే తొలగించకుండా లంచాలు తీసుకుని స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా అవినీతికి అక్రమాలకు పాల్పడుతూ కోట్లు గడిస్తున్నారని మండిపడ్డారు. అందరూ అవినీతి చేసుకుంటూ పోతే ఇక ప్రభుత్వా నియమ నిబంధనలు ఎందుకని వాటిని కాగితాలకే పరిమితం చేయడానికా అని ఆయన ప్రశ్నించారు.

### డిప్యూటీ, జోనల్ కమిషనర్ల వైఫల్యం తోనే

సికింద్రాబాద్ జోన్ పరిధిలోని ఉన్న సర్కిలలో డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్ నిర్లక్ష్యంతోనే అక్రమ నిర్మాణాలు భారీగా జరుగుతున్నాయని ప్రభుత్వాదానికి భారీగా గండి పడుతుందని పత్రికల్లో కథనాలు వచ్చిన, ప్రజలు ఫిర్యాదు చేసిన డిప్యూటీ కమిషనర్ జోన్ కమిషనర్ కేవలం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫార్వర్డ్ చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఏసీపిలను ప్రశ్నించడం లేదన్నారు. డిప్యూటీ కమిషనర్లు, ఏసీపీలు ఏకమై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ లంచాలే పరమావధిగా డ్యూటీ నిర్వహిస్తున్నరని అన్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో బౌద్ధ నగర్, సీతాఫలమండి, తార్నాక, మెట్టుగూడ, అడ్డగుట్ట డివిజన్లో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ డివిజన్లోనే ఇంత అవినీతి అక్రమాలు జరిగితే ఇక సాధారణ డివిజన్ ల పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. అందరూ లంచాలు తీసుకోవాలనుకుంటే ఇక జిహెచ్ఎంసి నిబంధనలు ఎందుకన్నారు. జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ట్విట్టర్ లో ఫిర్యాదు చేసిన సీఎం కార్యాలయం కూడా స్పందించకపోవడంతో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



### లాలాపేట రహదారిపైనే..

సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాల శ్రీనివాస్ ఇన్చార్జ్ అధికారి కావడంతో సికింద్రాబాద్ సర్కిల్ ని గాలికి వదిలేసి వచ్చిన లంచాలను జేబులో పెట్టుకోవడమే ఆయన డ్యూటీగా మార్చుకున్నారని సుధాకర్ ఆరోపించారు. కూల్చివేతలు చేయకుండా పోలీసులు ప్రొటెక్షన్ ఇస్తాలేరు అనడం విడ్డూరంగా మారిందని అనేక అక్రమ నిర్మాణాలకు నోటీసులు పూర్తిగా ఇచ్చి ఎందుకు కూల్చివేయడం లేదని లంచాలు తీసుకున్నారు కాబట్టే కూల్చివేతలు చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలని సుధాకర్ కమిషనర్ ను కోరారు.

# కేంద్ర జల సంఘం ఛైర్మన్‌తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

- మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ, ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై చర్చ
- కృష్ణాపై టెలిమెట్రీల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు వెల్లడి
- పాలమూరుకు 45, సమ్మక్క-సారక్కకు 44 టీఎంసీల కేటాయింపునకు విజ్ఞప్తి
- పోలవరం బ్యాక్ వాటర్ నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన జల వివాదాలు, ప్రాజెక్టుల పురోగతి, నీటి కేటాయింపులపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పలు ప్రతిపాదనలను ఆయన కేంద్రం ముందుంచారు. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ అంశం ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. బ్యారేజీ మరమ్మతులు, భవిష్యత్తు కార్యాచరణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు వివరించారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికలో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం, డిజైన్‌లో స్పష్టమైన లోపాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లో ఒక ప్రాంతంలో నిర్మిస్తామని ప్రతిపాదించి, ఆచరణలో మరోచోట నిర్మాణం చేపట్టారని మంత్రి తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు సీడబ్ల్యూసీలో సమగ్రంగా చర్చించి తదుపరి నిర్ణయాలు తీసుకోవాలని, ఈ అంశంపై ప్రస్తుతం అధ్యయనం జరుగుతోందని ఆయన వెల్లడించారు. ప్రజాధనం ఏమాత్రం వృథా కాకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా నదిపై టెలిమెట్రీల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన నిధులను ఇప్పటికే కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అందజేసినట్లు మంత్రి ఈ సందర్భంగా కేంద్ర జలసంఘం ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తొలి విడతకు 45 టీఎంసీల నీటిని, అలాగే సమ్మక్క-సారక్క బ్యారేజీకి 44 టీఎంసీల నీటిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా తెలంగాణ భూభాగంలో ఎదురయ్యే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి సెల్యూట్

**దేశ పౌరులంతా ఐక్యమత్యంగా ఉగ్రవాదంపై పోరాడాలి**

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను అంతమొందించిన భారత సైన్యం చర్యలు అభినందనీయమని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సాయుధ దళాలు విజయవంతం కావడాన్ని హర్షిస్తూ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న యుద్ధ ట్యాంక్ ముందు మిఠాయిలు పంచుతూ భారత సైన్యానికి సెల్యూట్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ మరియు కాశ్మీర్లలో ఉన్న ఉగ్రవాద మౌలిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించడాన్ని ఏఐవైఎఫ్ స్వాగతిస్తుందన్నారు. ఇటీవల పహల్గాంలో దారుణమైన ఉగ్రవాద దాడి చేసిన పాక్ ప్రేరేపిత ఉగ్ర చర్యల వలన, 25 మంది భారతీయ పౌరులు మరియు ఒక నేపాలీ జాతీయుడు ప్రాణాలను కోల్పోయామని, ఈ చర్యకు నేడు భారత సాయుధ దళాలు ధీటైన గట్టి జవాబు ఇచ్చారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఉగ్రవాదానికి ఎక్కడిదని వారు ప్రశ్నించారు.దేశ ప్రజలంతా భారత సాయుధ దళాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని, భారత పౌరులంతా ఐక్యమత్యంగా ఉన్నామనే సందేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు కళ్యాణ్, హేమంత్, శ్రీనివాస్, రమేష్,రమ్య, కీర్తన, ఫాతిమా,రాము తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు

- బండ్లగూడలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా
- నిరసన చేపట్టిన ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకుల అరెస్ట్
- అక్రమ నిర్మాణాలపై సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్న హైడ్రా అధికారులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (హైడ్రా) అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. చంద్రాయాణగుట్ట నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ మండలం, అక్బర్ నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇక్కడ సర్వే నంబర్లు 303 నుంచి 306 వరకు విస్తరించి ఉన్న సుమారు 2500 గజాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి, అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని గుర్తించిన హైడ్రా బృందం వాటిని కూల్చివేసింది. ఇటీవలి కాలంలో చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. ఈ తాజా చర్యలతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అయితే, హైడ్రా చేపట్టిన ఈ కూల్చివేత కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ఎంఐఎం కార్పొరేటర్లు, మహిళా నాయకులు ఆందోళనకు దిగారు. "హైడ్రా రంగనాథ్ డౌన్ డౌన్" అంటూ వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ నిరసనల నేపథ్యంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న పలువురు ఎంఐఎం నాయకులు మరియు మహిళా నాయకులను అదుపులోకి తీసుకున్నారు. హైడ్రా దాడుల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.



ప్రభుత్వ స్థలాలు లేదా చెరువు శిఖం భూముల్లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే, ఆ సమాచారాన్ని తమకు అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారుల వర్గాలు ఈ సందర్భంగా స్పష్టం చేశాయి. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతామని, ప్రభుత్వ భూముల పరిరక్షణే తమ లక్ష్యమని వారు తేల్చిచెప్పారు.

# కాప్రా డిసి కనుసైగల్లో అక్రమ నిర్మాణాలా.?

- ఎక్కడ చూసినా యథేచ్ఛగా ఆక్రమ నిర్మాణాల జోరు
- లంచాలు ఇస్తే స్టీల్ ప్లస్ టు అనుమతులు ఉంటే పెంట్ హౌస్ ఫ్రీ
- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు
- సర్కిల్ పరిధిలోని ఎక్కడ చూసినా ఇదే తంతు
- టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాల కుల్చివేతలకు వెనుకాడుతున్న డిప్యూటీ కమిషనర్ జగన్

**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సర్కిల్ పరిధిలో ఎటూ చూసినా బంపర్ ఆఫర్ కొనసాగుతుందనే దోరణి కనిపిస్తోంది. స్టిల్ ప్లస్ టు అనుమతులు ఉంటే చాలు పెంట్ హౌస్, అదనపు అంతస్తుల నిర్మాణం చేసుకోవచ్చు అన్నట్లుగా మారింది పరిస్థితి. కాప్రా సర్కిల్ పరిధిలో ప్రతి డివిజన్లో ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతుంది. ఏ బిల్డింగ్ చూసినా స్టిల్ ప్లస్ టు అనుమతులు పొంది పెంట్ హౌస్, అక్రమ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా, చర్లపల్లి, ఏఎస్ రావునగర్, హెబ్బీకాలనీ, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇదే తంతు నడుస్తోంది. పద్మశాలి టౌన్ షిప్ , ఈసీనగర్ తో పాటు పలు కాలనీల్లో స్టీల్ ప్లస్ టు అనుమతులు తీసుకుని అదనంగా మరో అంతస్తు, పెంట్ హౌజ్ నిర్మాణాలతో పాటు రెసిడెన్షియ్ సాగిస్తున్నారు. ఇందుకు అధికారులు, మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటంలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎవరికి వారే అక్రమ నిర్మాణాలను చేపడుతుంటే, నియంత్రించవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదేమంటే ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరుగడం లేదా.? మేము నిర్మిస్తే తప్పేమిటీ అని అక్రమ నిర్మాణదారులు ఎవరికి వారే సమర్థించుకుంటున్నారు. ఇందుకు మున్సిపల్ సిబ్బంది భవనాని ఒక రేటు చొప్పున వసూలు చేసుకుని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇందులో చైన్ మెన్ లు కీలక పాత్ర పోసిస్తూ సపరేటు ఓ రేటు చొప్పున వసూలు చేసుకుంటున్నట్లు స్థానికులు ఆరొపిస్తున్నారు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి



కాప్రా సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా సెల్ ప్లస్ టు అనుమతులు పొంది అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపట్టుకుంటూ పోతే ప్రభుత్వ ఆదాయానికి బారీగా గండి



పడుతుంది. అక్రమ అంతస్తులను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మొద్దు నిద్రలో ఉండడంవల్ల ఒకరు కడుతున్నారు అంటూ మరొకరు, ఇలా ప్రతి ఒక్కరు ఎలాంటి అనుమతులు లేకుండా పెంట్ హౌస్ లు, కమర్షియల్ నిర్మాణాలు , పార్కింగ్ స్థలాలను వదలకుండా దుకాణాల నిర్మాణాలు చేపడుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన నూతన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణల్ అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588